RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

₹ : 5
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
www.facebook.com / christavanaadu
www.christavanaadu.weebly.com
CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY
REGD. NEWS PAPER

POST BOX NO. : 2, OLD DAIRY FARM POST,
ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040.
A .P., INDIA. Call : 9346960601, 9490266640.
christavanaadu@gmail.com & christavanaadu1@yahoo.co.in

సంపుటి : 10 సంచిక : 13
ఎడిటర్ : వై.కనకరాజు
2016 ఫిబ్రవరి 16-29
పేజీలు : 8

మార్చిలో...
'క్రైస్తవనాడు' చందాదారులకు
ప్రత్యేక కానుకగా అందించబోతున్న పుస్తకం...





చందాదారులకు ఉచితం!
ఇతరులకు 30 రూ॥లు మాత్రమే
వివరాలు 2వ, పేజీలో..

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు! 'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★ వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★ ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

## రక్షణకర్త




నా రక్షణ నిత్యముండును నా నీతి కొట్టివేయబడదు. ★

నేటి సమాజంలో "రక్షణ" అనుమాటకు పరిపరివిధాల అర్థాలు చెబుతారు. సృష్టిలో ఒక్కొక్కరు ఒక్కొక్క విధమైన రక్షణానుభవాలను గూర్చి మాట్లాడుతారు. రాజకీయ పార్టీలకు వారి నాయకుని యొక్క తెలివి తేటలు, పరిపాలనా విధానాలే రక్షణ అని నమ్ముతారు. ఇదెంత వరకూ నిజమని మనమాలోచిస్తే ఇప్పటికీ ఎన్నో రాజకీయపార్టీలు పుట్టినా అనేకం గుర్తింపు పొందనివిగా వున్నాయి. మరికొన్నయితే కాలగతిలో కనబడకుండా పోయినవి వున్నాయి. అందువలన నాయకులు పార్టీని రక్షింపలేని విధం అనేకసార్లు మనకు కనబడుతుంది.

2



తల్లి ప్రియాన్ని కోరుతుంది. ప్రియంగా మనల్ని చూస్తుంది. తండ్రి హితాన్ని కోరుతాడు. ఈ రెండూ కోరేవాడే దేవుడు.

-చినజీయర్



గతాన్ని పట్టుకొని వేలాడేవాడు భవిష్యత్తును పోగొట్టుకుంటాడు.

జాన్ పి.లాజరస్
రాజమండ్రి.



ప్రపంచంలో అందరూ గొప్పవాళ్లు కాలేరు. కాని అందరిలోంచే గొప్పవాడు పుడతాడు.

-అల్లు అర్జున్
(జులాయి చిత్రంలో)


సంచలన సువార్తికుడు, రచయిత, జర్నలిస్టు రెవ.టి.ఏ. ప్రభుకిరణ్ గారి
సాక్షి క్రైస్తవ ఆధ్యాత్మిక వ్యాసాల పుస్తకం

ఆకాశ ధాన్యం

(ప్రతి ఆదివారం సాక్షి దిన పత్రికలో ప్రచురమవుతున్న క్రైస్తవ వ్యాసాల సంకలనం)



'ఆకాశ ధాన్యం' తో పాటు మరో 2 పుస్తకాలు,
ప్రభుకిరణ్ పాడిన క్రైస్తవ గీతాల CD
పోస్టేజితో సహా కేవలం రూ. 350/- మాత్రమే.
కింది బ్యాంక్ అకౌంట్‌లో జమచేసి
మీ అడ్రసు పోస్టు కార్డుపై రాసి పంపండి
లేదా MO చేయండి




SBI : T. Prabhu Kiran
A/c No : 352 7888 0828
(Old MLA Qrts Branch,Hyderabad)
వివరాలకు : 09502828025
T.A. Prabhu Kiran, Flat No. 406, Imperial Castle APTS, Narayanguda, Hyderabad - 500 027

# ఎడ్వర్డ్ విలియమ్స్ కి పిచ్చిపట్టిందా?!

ఈ మధ్యకాలంలో ఎడ్వర్డ్ విలియమ్స్ బోధలు వింటున్న వారు - వీడికి పిచ్చి పట్టిందా? ఇలా మాట్లాడుతున్నాడు అనుకుంటున్నారు. ఇతడు సిబియన్ అనే సంస్థ ఆధ్వర్యంలో 'నిరీక్షణ' ప్రోగ్రాంలో కనబడేవాడు. ఎవరెవరో మార్పుచెంది క్రీస్తును నమ్మారన్న సాక్ష్యాలు చూపేవాడు. ఇప్పుడేమో ఇలా వీధుల్లంట, సభల్లోను పిచ్చి పట్టిన వాడిలా మాట్లాడుతున్నాడు. దాన్నే యేసుబోధ అన్న భ్రమ కల్పింప జూస్తున్నాడు. వీడి మాటల్లో కుక్కల్తో పోల్చబడినవారు ఎన్నో కష్టనష్టాలకోర్చి సేవలో తిరుగుతుంటే, వీడేమో ఎసి గదుల్లో.. కోరుకున్నంత రెమ్యూనరేషన్ పొందుతు బోధించడానికి వస్తుంటాడు. బోధలో వీడే పిచ్చి కుక్కలా మొరుగుతూ, ఇతరుల్ని వారి సేవలను, తుదకు విశ్వాసుల్ని సహితం



కుక్కల్తో పోల్చుట తగదంటూ హితవు పలుకుతున్నారెందరో సేవకులు.

వీడి పైత్యం ముదిరి తుదకు దేశాధినేతల్ని సహితం దుష్టులుగా చిత్రీకరించుట చేస్తున్నాడన్నది అనేకుల అభియోగం. 'వీడు - వీడి బోధలు' అంటూ 'క్రైస్తవనాడు' వీడి గురించి సమాజానికి తెలిపితే క్రైస్తవ సమాజానికి ఎంతో మేలు చేసినట్లు అవుతుందని ఎందరో మాకు తెలుపుతున్నారు. ఇలాంటి వారిని గురించి మాకు చెబితే తప్పక తెలుపుతాం అని ఎప్పుడూ ప్రచురిస్తూనే ఉంది 'క్రైస్తవనాడు'.

తప్పక ఎడ్వర్డ్ విలియమ్స్‌లాంటి వారి బోధలను 'క్రైస్తవనాడు' సమాజానికి ఎప్పటికప్పుడు తెలియజేస్తూనే ఉంది.. ఉంటుంది.. తప్పక చదవండి.. ఈ విషయంపైనా 'క్రైస్తవనాడు' స్పందిస్తుంది. ఆ యా విషయాలను వీలున్నంత మందితో పంచుకోవాలనీ ఎప్పటిలానే కోరుతున్నాం. - ఎడిటర్.

ప్రార్థించండి! పాల్గొనండి!! దైవ దీవెనలు పొందండి!!!

యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)
1-9-52/ఇ/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020.

యు.పి.ఎఫ్.
ఆదివారపు సాయంకాల ఆరాధన
ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్,
హైదరాబాద్‌లో జరుగును.



జాయ్ చెరియన్
యు.పి.ఎఫ్.ఫౌండర్ & ప్రెసిడెంట్

సమయము :
సా॥ 5 గం॥ల నుండి
8.30 ని॥ల వరకు

అందరికి ఆహ్వానము

వివరములకు :
040-27624030

అన్ని వాహనములకు పార్కింగ్ సౌకర్యము కలదు. బస్ & రైలు (ఎమ్.ఎమ్.టి.ఎస్) సౌకర్యము కలదు.
బస్ నెం. 86,86కె, 86జె కోఠి మరియు సికింద్రాబాద్ నుండి కలవు.

స్వస్థతలకొరకు వెళ్లేవారు ఎక్కువైపోతున్నారు. ఆ ఉంగరం ధరించండి, ఈ ఉంగరం ధరించండి, లేక మరేదో ధరించండి అన్నవారిదగ్గరకు వెళ్లే వారిగా క్రైస్తవులూ ఉండుట బాధాకరం అని ఓ టివి చానళ్లో డా.ఎన్.జయపాల్ అన్నారు.



విశాఖలో చర్చలకు కారణమౌతున్న ఆలీవర్ రాయ్?!

వివరాలు తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో





ప్రొఫెసర్ పి.శామ్ కుమార్
డైరెక్టర్ ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి,
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.


స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి.లో

వాక్యాన్వేషణ

కార్యక్రమాన్ని చూడండి!

నిరీక్షణ టి.వి.లో
ప్రతిరోజు మధ్యాహ్నం
1:30 ని॥ లకు

వివరములకు : 9 666 444 222




(మొదటిపేజీ తరువాయి)

ధనం రక్షిస్తుందనుకుంటే ఒకప్పుడు బీదలు ధనవంతులగుట వారే తిరిగి తమ అంతస్తులను కోల్పోవుటను చూస్తున్నాం. కీర్తిని తమకు రక్షణగా భావించువారెందరో తరువాత తరాలలో తమ ప్రభావాన్ని కోల్పోవుటను చూస్తున్నాం. ఇలా మనం ఆలోచిస్తూపోతే ఈ జీవిత కాలంలోనే మనం సంపాదించుకున్నవేవి మనకు రక్షణగా, తోడుగా నిలువలేక పోతున్నాయి. ఈ జీవితం తరువాత మరో గొప్ప జీవితం మానవులకుందని చెబితే నమ్మేదెవరు? బైబిలును ప్రేమించి చదివి గ్రహించు క్రైస్తవులు తప్ప. ఈ లోకంలో మనకు రక్షణ అనుకునేవేవైనా కనీసం మన జీవనయాత్ర భూమిపై ముగిసేవరకైనా ఉంటాయన్న నమ్మకంతో జీవించగలమా? అలాంటి నమ్మకం మానవులకుండుట అసాధ్యం. ఎందుకనగా ఇప్పటి యాంత్రిక జీవన విధానంలో పరుగుతో కూడిన పోటీతత్వం పెరిగిందనుట అతిశయోక్తికాదు. అటువంటి విపత్కర పరిస్థితులలో జీవిస్తున్న మనకు ఆదరణ లభించునది ఆధ్యాత్మికత లోనే సుమా!

ఆధ్యాత్మిక తత్వం అలవర్చుకున్నవారు ఎక్కువున్న ప్రాంతాలు ఎంతో శాంతివంతంగా ఉండుటను చూస్తున్నాం. అటువంటి వారు పరిసర ప్రాంతీయులందరికీ ఆదర్శప్రాయులుగా ఉంటూ వారిని తగిన సమయమందు ఆధ్యాత్మికతలోనికి నడిపించుటకు ప్రయత్నిస్తారు. జీవితాలలో కలిగే అనేక సంఘర్షణలకు సంతృప్తికరంగా సమాధానాలను ఇచ్చి శాంతిపథం వైపు నడిపేది ఆధ్యాత్మికతే. ఆధ్యాత్మికతలో క్రైస్తవం ఎంతో భిన్నంగా కనబడుతుందనేది మనకు తెలుసు

సమాజంలో భక్తులలో అధిక శాతం వారు తమ పాపాలకు ప్రాయశ్చిత్తంగా బలులు అర్పిస్తూ పాపాలకు రక్షణ పొందినట్లు భావిస్తూ ఉపశమనం పొందుతారు. మనకైతే తండ్రియైన దేవుడే తన ప్రియ కుమారున్ని ఈ లోకానికి పంపి శిలువపై బలి అర్పించి సర్వలోకులను పాపాలనుండి రక్షించినట్లు తెలుసు. ఈ రక్షణకు అంతం లేదు. శాశ్వత రక్షణ. ఈ యుగం నిలుచునంతవరకూ అనగా ప్రభువు రాకడ వరకూ కాపాడే నిత్యరక్షణ. ఇది మనలను నిత్యము రక్షించేదని గ్రహించి భయభక్తులు కలిగి వుండాలి.

అంతగొప్ప రక్షణను పొందిన మనలో అనేకులు రక్షణ విషయంలోను, దేవుని పనుల యందును ఎంతో నిర్లక్ష్యతను అగుపర్చుట చూస్తుంటాం, వింటుంటాం. వారలా భావించుటకు కారణం వారికి దేవునిగూర్చి బోధించే బోధలో పసలేదని సులువుగా గ్రహించవచ్చును. అందువలన వారు దేవుని పనులయందు ఆసక్తి కనబర్చక రేపు చూడొచ్చు, చెయ్యొచ్చు అని వాయిదాలు వేస్తారు. అలా అనుకునేవారెవరైనా రేపటికి ఈ లోకంలో ఉండగలరని చెప్పలేనివారే అంటుంది లేఖనం. ఇది గుర్తెరగాలి. మనందరి రక్షణకు ప్రణాళిక దేవునిదైతే దిగ్విజయంగా దాన్ని అమలుపర్చిన వారు మన ప్రభువైన యేసుక్రీస్తు. మనకోసమే కాదుగాని సర్వలోకుల పాపాలకోసం ఆయన శిలువపై బలియై తన పరిశుద్ధ రక్తం చిందించినట్లు లేఖనాలు సాక్ష్యమిస్తున్నాయి. మనకోసం దేవుని చిత్తం సంపూర్ణంగా నెరవేర్చుటకు భూమిపైకి నేటికి సుమారు 2000 సంవత్సరాలకు పూర్వమే శరీరధారిగా వచ్చిన దేవుని కుమారుడాయనని తెలియని క్రైస్తవులెవ్వరు? తెలుసుకున్న వారందరూ ఆయన చేసిన రక్షణ కార్యం ఎంత గొప్పదో తమ బ్రతుకు కాలంలో ఒకసారైన సంపూర్ణంగా ఆలోచించాలి. లేనియెడల అటువంటివారిని క్రైస్తవులనొచ్చా? అన్నది లేఖనాలెరిగినవారి ప్రశ్న.

**దేవుని ఎరుగుదుమని వారు చెప్పుకొందురు గానీ అసహ్యులును, అవిధేయులను, ప్రతి సత్కార్యము విషయమై భ్రష్టులునైయుండి. తమ క్రియలవలన ఆయనను ఎరుగనున్నట్టున్నారు. ★**

క్రీస్తునంగీకరించిన వారెవరైనా ఆయనను మరియెక్కువగా తెలుసుకొనుటకు ఇష్టపడాలి. అందుకు వారు బైబిలును క్షుణ్ణంగా ధ్యానించాలి. తెలియనివి సంఘకాపరులను, పెద్దలను, విజ్ఞులను అడిగి తెలుసుకోవాలి. ఇందుకు భిన్నంగా తమ బాగోగులను గూర్చియే చర్చిలకు వస్తూ ఎల్లప్పుడు తమ కొరకు మాత్రమే ప్రార్థనలు చేస్తూ జీవితం ముగించుకున్న వారు క్రీస్తుకు చేసిన మేలేమిటి? వారిని వారే పరీక్షించుకోవాలి. మారుమనస్సు పొంది ఆశీర్వాదానికి నోచుకోవాలి.

**అందరును తమ స్వకార్యములనే చూచుకొనుచున్నారు గాని యేసుక్రీస్తు కార్యములను చూడరు. ★**

పై దేవుని వాక్యం మనలో అనేకులకు ఎంతో హెచ్చరికగా ఉంది. అందువలన యేసు క్రీస్తును గూర్చి చేయవలసిన కార్యాలున్నాయని గుర్తెరగాలి. అవి తెలుసుకుంటూ చేస్తూ మన బ్రతుకు కాలం ముగించుకోవాలి. అట్లు చేయక బ్రతుకుకాలం ముగించుకున్న వారు క్రీస్తుకార్యాలను ఏమాత్రం ఆలోచించనివారేనన్నది సత్యదూరంగాదు. బైబిలునందు దేవుడు ఒక క్రమం ఏర్పరచారు. క్రమం ఎరిగి మన జీవితాలను ధన్యతను పొందువిధంగా మలచుకోవాలి. ఆ క్రమాన్ని ఇహమందు పాటించని వారిని ప్రభువేమంటున్నారో చూడండి.

**అప్పుడు నేను మిమ్మును ఎన్నడును ఎరుగను. అక్రమము చేయువారలారా నా యొద్దనుండి పొందని వారితో చెప్పుదును. ★**

ఇకపైనైనా బ్రతుకుకాలమంతా సర్వలోకం కోసం తన ప్రాణాన్ని పెట్టిన మన ప్రభువైన యేసు క్రీస్తును రక్షణకర్తగా గుర్తుంచుకుంటూ అనుక్షణం నిరీక్షణతో, భయభక్తులతో గడపాలి.

**అనుదినము ఆయన రక్షణసువార్తను ప్రకటించుడి. ★**

ఆలాగున జీవించువారికి ఆయన కృప తోడుగా ఉంటుందనేది లేఖన సాక్ష్యం. సమయముండగానే ప్రభువు కార్యాలను తెలుసుకుంటూ, నిర్వర్తిస్తూ బ్రతుకును క్రీస్తునందు పండించుకోవాలి. రక్షణకర్తయైన దేవుడు సదాకాలం మనకును, ప్రభువు కార్యాసక్తి కలవారికిని తోడైయున్నారు. అందుకు 'దేవునికి స్తోత్రము'.

క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమపరుస్తున్నప్పుడు మనలో కొందరిలా ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. -ఎడిటర్

# క్రీస్తు ఆరాధన కూడిక


బ్రదర్ బాబురావు


డా.జోసెఫ్ మూర్తి


పాస్టర్ విజయరాజు

**ఆరిలోవ, విశాఖపట్నం :** స్థానిక 'క్రీస్తు సీయోను ప్రార్థనా మందిరం' వార్షికోత్సవాన్ని సంఘ కాపరి పాస్టర్ విజయరాజు ఫిబ్రవరి 17 న క్రీస్తు ఆరాధన కూడిక పేరట నిర్వహించారు. ముఖ్య అతిథిగా డా.జోసెఫ్ మూర్తి, వాక్యోపదేశకులుగా గుంటూరు కు చెందిన బ్రదర్ బాబురావు ఆహ్వానించబడ్డారు. తన సాక్ష్యంతో కూడిన సందేశాన్ని బ్రదర్ బాబురావు చెప్పుకొచ్చారు. అనంతరం వచ్చిన వారికి భోజన ఏర్పాట్లు చేసారు. పరిస్థితిని బట్టి వస్త్రాల పంపకాన్ని వాయిదావేసారు పాస్టర్ విజయరాజు.

యేసుక్రీస్తు అందరికి ప్రభువు (అపొ.10:36)

క్రైస్తవనాడు ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY REGD. NEWS PAPER
PUBLISHED FROM VISAKHAPATNAM
పాఠకులకు ప్రత్యేక కానుక!

దేవుని వాక్యమే సకలాశీర్వాదాలకు కారణం.. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు'కు ఆయుధం

సత్య పరంపర - I

ఇప్పటివరకు మీరు విన్నది 'సత్యము' కాకపోవచ్చు! చదవండి.. మీ స్నేహితులకు పరిచయం చేయండి!

'క్రైస్తవనాడు' పేపరుకు సంబంధించిన 'సంచలనం' సృష్టించిన అనేక ఆర్టికల్స్ 'సత్యపరంపర' గా ఇలా అందిస్తున్నాం.

సేవ ఘనంగా చేసినవారిని గురించి 'యేసుకు సాక్షి'లోను, కళాకారులను గురించి 'క్రైస్తవ కళా సౌరభ్యము'లోను పాఠకులకుఅందిస్తున్నాం. మీ ప్రాంతాల్లో అటువంటి వారెవరున్నా మాకు తెలియజేయగలరు.

32 పేజీలు

వెల ₹ : 30

లోపలి పేజీల్లో... తెలుగు రాష్ట్రాల్లో పేరెన్నికగన్న బోధకుల రచనలు, హితోక్తులు, సత్యసంబంధ వివరణలు ఒకే వేదికగా ఈ పుస్తకంలో చదవండి.. మీ అభిప్రాయాలను 'క్రైస్తవనాడు'కు తెలియజేయండి - ఎడిటర్

ప్రపంచ దేశాల్లోకెల్లా ఒక చదరపు మైళ్ల వైశాల్యంలో ఎక్కువ చర్చ్‌లు ఉన్న దేశం జమైకా




'క్రైస్తవనాడు' ప్రారంభించబడి 10 సంవత్సరాలైంది. అందుకు దేవుని దయతోబాటు చందాదారులైన మీ ప్రార్థనా సహకారాలూ కారణం. అందువల్ల కృతజ్ఞతతో ఉచిత కానుకగా ఈ పుస్తకాన్ని చందాదారులకు అందిస్తున్నాం. మా కొరకు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోవాలనీ కోరుతున్నాం. - ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు

ప్రార్థించండి! పాల్గొనండి!! దైవ దీవెనలు పొందండి!!!
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)
1-9-52/a/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020.
యు.పి.ఎఫ్.
ఆదివారపు సాయంకాల ఆరాధన
ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్, హైదరాబాదులో జరుగును.



జాయ్ చెరియన్ యు.పి.ఎఫ్.ఫౌండర్ & ప్రెసిడెంట్

సమయము : సా॥ 5 గం॥ల నుండి 8.30 ని॥ల వరకు
అందరికి ఆహ్వానము
వివరములకు : 040-27624030
అన్ని వాహనములకు పార్కింగ్ సౌకర్యము కలదు. బస్ & రైలు (ఎమ్.ఎమ్.టి.ఎస్) సౌకర్యము కలదు.
బస్ నెం. 86,86కె, 86జె కోఠి మరియు సికింద్రాబాద్ నుండి కలవు.

సంచలన సువార్తికుడు, రచయిత, జర్నలిస్టు రెవ.టి.ఏ. ప్రభుకిరణ్ గారి సాక్షి క్రైస్తవ ఆధ్యాత్మిక వ్యాసాల పుస్తకం
ఆకాశ ధాన్యం



'ఆకాశ ధాన్యం' తో పాటు మరో 2 పుస్తకాలు, ప్రభుకిరణ్ పాడిన క్రైస్తవ గీతాల CD పోస్టేజీతో సహా కేవలం రూ.350/- మాత్రమే. కింది బ్యాంక్ అకౌంట్‌లో జమచేసి మీ అడ్రసు పోస్టు కార్డుపై రాసి పంపండి లేదా MO చేయండి
SBI : T. Prabhu Kiran
A/c No : 352 7888 0828
(Old MLA Qrts Branch,Hyderabad)
వివరాలకు : 09502828025



T.A. Prabhu Kiran, Flat No. 406, Imperial Castle APTS, Narayanguda, Hyderabad - 500 027

Years of Nursing Excellence 28 1988 2016 Lukes GOD'S OWN PEOPLE
St. Luke's Minority Educational Society
The Promised Land, Luke's Campus, Yendada, Visakhapatnam - 45
College : Plot #49, Daspalla Hills, Visakhapatnam - 3
Email ID: admin@stlukesindia.org, www.stlukesindia.org
Mobile: 9848199414, 9948341493 Tel: 0891-2565364

సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము (కీర్తన 133:1)

'క్రైస్తవనాడు' పాఠకులకు మాత్రం ఉచితం!

గత పదేండ్లగా 'క్రైస్తవనాడు' పేపర్లలో ప్రచురితమై... 'సంచలనం' సృష్టించిన అనేక ఆర్టికల్స్ ఇప్పుడు అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చాం!
'సత్య పరంపర -1' పేరుతో పుస్తకంలా లభిస్తున్నాయి.
అన్ని పేజీలు రంగుల్లో ! వేల కేవలం 30 రూ॥లు మాత్రమే!!

మీ ప్రాంతాల్లోనున్న క్రైస్తవ పుస్తకాల షాపుల్లో లభిస్తాయి. లేదంటే మాకు సంప్రదిస్తే పోస్టేజీ ఖర్చుతో కేవలం 40 రూ॥ లకే పంపగలం - ఎడిటర్, 'క్రైస్తవనాడు'.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

16-29 ఫిబ్రవరి 2016

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక





# గొప్పవారు

గొప్పవారెవరంటే లోకాన అనేక రకాలుగా జవాబులొస్తాయి. ఆధ్యాత్మికం, ధనం, చదువు, ఉద్యోగం, వ్యాపారం ఇలా ఒక్కొక్కరు ఒక్కోదాన్ని గొప్పగా ఎంచుతారు. దాన్ని కలిగున్నవారు గొప్పవారని నమ్ముతారు. ఎవరి వాదన వారిదే! ఆ వాదం, దానివల్ల వచ్చే వివాదం మనకక్కర్లేదు. గొప్పవారు ఎవరు అన్న ప్రశ్నకు మన జవాబేంటి? దీనికీ మరనేక జవాబులు రావచ్చు. వస్తాయి కూడా! అందుక్కారణం పైనే మనం చెప్పుకున్నాం. ఒక్కొక్కరిది ఒక్కోరకమైన అభిప్రాయమని. దాన్నిబట్టే వారి నిర్వచనముంటుంది. ఇదే విషయానికి 'శకపురుషుడు' జవాబెలా ఇచ్చారో చదివితే ఒకింత ఆశ్చర్యం కలుగక మానదు. పరలోక రాజ్యములో ఎవరు గొప్పని శిష్యులు ఆయన్ని అడిగారు. దానికాయన ఓ చిన్న బిడ్డను దగ్గరకు తీసుకొని ఇచ్చిన జవాబు **– మీరు మనస్సు మార్పునొంది చిన్న బిడ్డల వంటి వారైతేనేగాని పరలోకరాజ్యములో ప్రవేశింపరని నిశ్చయముగా చెప్పుచున్నాను. కాగా ఈ 'బిడ్డవలె తన్నుతాను తగ్గించుకొనువాడెవడో' వాడే పరలోక రాజ్యములో 'గొప్పవాడు'.** చిన్నపిల్లలు నిష్కల్మషులు. మనం గిల్లినా గిచ్చినా మరు నిమిషంలోనే అది మరచి మన దగ్గరకు వచ్చేందుకు సంశయించరు. మనం చేసిందాన్ని మరచిపోతారు. మనల్ని నవ్వుతూ పరవశింపజేస్తారు. అన్యాయమేంటో తెలియదు. అక్రమాలన్నవి ఎరుగరు. దోపిడి దుర్మార్గాలకు తావేలేదు. ఆకలేస్తేనే ఏడుస్తారు. ఆకలి తీరితే తన మన భేదం లేకుండా ఎవరిచెంతకైనా చేరుతారు. వారిని ఆనందింపజేస్తారు. తమ బోసి నవ్వులతో బాధల్ని మరచిపోయేట్లు చేస్తారు. ఇలా చెప్పుకుంటూపోతే చాలానే ఉన్నాయి. ఇప్పుడాలోచించండి, శకపురుషుడైన యేసుక్రీస్తు తన శిష్యులకిచ్చిన జవాబులో ఎంత మర్మముందో! యేసు చెప్పినట్లు 'తన్ను తాను తగ్గించుకున్న' ప్రతివారు 'పరలోకరాజ్యం'లోనే గొప్పవారైతే.. 'నరలోక రాజ్యం'లో మరెంత గొప్పగా కీర్తినొందగలరోకదా! ఇది 'సత్య' సాక్ష్యము.



"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

# దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం

బ్రదర్ వై.లీలా రవిరాజు

బైబిల్ / దేవుని మాట × సైన్స్ శాస్త్రజ్ఞుల / మాట



మన కాలగతులు దేవుని చేతిలో ఉంటే మనం తప్పించుకొని ఎక్కడికెళ్లగలం? ఆలోచించండి! మనం తల్లి గర్భంలో పడినప్పటినుండి ప్రతి క్షణం దేవుని చిత్త ప్రకారమే ఉంటుందని ముందుగా ఎరగాలి. చిన్న ఉదాహరణ... దేవుడు మన తండ్రిద్వారా మనల్ని తల్లి గర్భంలోకి ప్రవేశింపజేసిన క్షణం మనం ఎరుగము. దీని విషయమై శాస్త్రవేత్తలందరూ అనేక పరిశోధనలు చేస్తూనే ఉన్నారు. అలాగే ఏ క్షణాన మనం భూమ్మీదకు వస్తామో మనకే కాదుగాని తల్లికి చికిత్స చేస్తున్న డాక్టర్లకు సైతం తెలియదు. వారు ' ఫలాన ఇన్ని గంటల్లో ' అని చెప్తారే తప్ప క్షణాలను చెప్పలేరు. అలాగే మనం భూమ్మీదకు వచ్చినప్పటినుండి మనకు తెలియకుండానే ఏడ్చుట, నవ్వుట, తల్లిని తరువాత తండ్రిని గుర్తించుట, నడచుట , మాట్లాడుట ఇలా అనేక విధాలుగా మార్పులు చెందుతుంటాం. అంటే ఏ సమయంలో ఏది జరగాలో అది ఆ సమయానికి దేవుడే మన పట్ల నెరవేరుస్తున్నారని గ్రహించాలి. అలాగే మన జీవితంలో చివరి ఘట్టం మరణం. ఇది కూడా ఏ క్షణాన వస్తుందో మనకు తెలియదు. ఈ రోజు మనం చూసిన వారు రేపటివరకు ఉంటారన్న గ్యారెంటీ లేదు. అసలు మనమే మరో క్షణం వరకు జీవిస్తామో జీవించమో గ్యారెంటీ లేదు. అది కూడా దేవుని చిత్త ప్రకారమే జరుగుతుంది. దేవుడు మనలను భూమ్మీదకు పంపినప్పుడు 'నరులారా తిరిగి రండి' అని అన్నారు కాబట్టి తప్పనిసరిగా ఎక్కడినుండి వచ్చామో అక్కడకు వెళ్లిపోవాల్సిందే! ఇది ప్రతి మనిషి జీవితంలో జరిగేదే. వెళ్లే చోటు శాశ్వతమైన దేవుని దగ్గరకా లేక ఆరని అగ్ని దగ్గరకా అనేది మన చేతుల్లో ఉంది. దేవుడు రెండు దారులు మన యొద్దనే పెట్టారని పరిశుద్ధగ్రంథమైన బైబిల్లో చూడగలం. ఇంకో విషయం... మేము నడిచే దారి దేవుని చెంతకేనని అనుకొనే వారు ఉన్నారు. కాని అది నాశనానికి తీసుకెళ్తుందని వారికి తెలియదు. దేవుని మార్గం ఎప్పుడు నిమ్మళంగా ఉంటుంది. ఆ సంగతి వారికి తెలియదు. అట్టివారు వెళ్లే మార్గం ఎప్పుడు గజిబిజిగానే ఉంటుంది. ఎందుకంటే వారి సొంత ఆలోచనలతోనే జీవితాంతం నడుస్తారే గాని అసలు దేవుడు మన పట్ల ఆలోచించేది ఏంటి? ఆయన మనకు సిద్ధపరచిన త్రోవలోనే ప్రయాణిస్తున్నామా అనేది అనుక్షణం అందరూ సరిచూచుకోవాలి. మనం దేవునిలో నడవాలంటే ముందుగా దేవున్ని నమ్మాలి. ఆయన వాక్యాన్ని మన హృదయాల్లో ఉంచుకొని దానిని పాటించాలి. మరి ముఖ్యంగా ఎవరైనా తమ ప్రార్థనల్లో లోకానికి సంబంధించిన డబ్బు, పరపతి, హోదాలు అడిగేకన్నా నన్ను నీ మార్గంలో నడుపు తండ్రి అని వేడుకొంటే దేవుడు తప్పక ఆయన మార్గంలో నడిపిస్తారు. ఆయన నడిపించే మార్గం తన రాజ్యానికి కాబట్టి దానికి మార్గం ఆయనకు మాత్రమే తెలుసు. మనకు అండగా యేసుక్రీస్తువారు కూడా మన చెంతనే ఉన్నారు. ఈ లోకంలో అంతకన్నా ఇంకేం కావాలి. మన పుట్టుక దేవుని చిత్త ప్రకారం జరిగినప్పుడు మన నడవడిక కూడా దేవుని చిత్త ప్రకారం జరిగితే దేవుని ఆశీర్వాదం మనకే కదా. దేవుని ఆశీర్వాదం మనకు తోడైయుంటే ఈలోకంలో మన కన్నా గొప్పవారు ఉంటారా? ఉండరు. ఇది సత్యం. మన ప్రభువైన యేసుక్రీస్తు వారే దేవుడు వ్రాసుకున్న విధంగా నడిచారన్న లేఖనం బైబిల్లో చూడగలం. మీరలా నడకుంటే ఆ లేఖనాన్ని బట్టే తీర్పులోకి వెళ్లగలరు. జాగ్రత్తసుమా!

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**

చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 8885362270 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

Online A/C : CHRISTAVANAADU, Current A/C : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsha Nagar Branch, Visakhapatnam - 530 040
IFSC Code : ANDB0001396

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 410 / 1 / 2, Ambedkar Nagar, Arilova,
Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9490266640



బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే... దుర్బోధకులకు చెక్ పెట్టే....?! అనేక మర్మగర్భ వాక్య సారాంశాలు సులువుగా నేర్పే...

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

# ఇలా ఉన్నారేమో...?!

## సరిచూచుకోండి... సరిచేసుకోండి!!

**నీ (దేవుని) యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచికొని యున్నాను. ★**

లోకంలో అనేకసార్లు అనేమందిని గూర్చి వారు భ్రష్టులండీ! అన్న మాటలను వింటుంటాం. అది నేడు సర్వసామాన్యం. దేవుని గ్రంథమైన బైబిల్లో కూడా భ్రష్టులను గురించి వ్రాయబడింది. అనేకమంది దేవుని దృష్టిలో భ్రష్టులుగా పరిగణింపబడ్డారు. క్రైస్తవులైన వారందరూ దినదినం దేవుని వాక్యాన్ని తమ బ్రతుకుల్లో కార్యాచరణలో చూపాలి. అది అనేకులను ఆలోచింపజేయగలగాలి. ఆచరింపజేసేట్లు పురిగొల్పాలి. అప్పుడే క్రైస్తవులంగా మన జీవితానికో అర్థం, పరమార్థం ఉంటుంది. అట్టి జీవితాన్ని గడపనివారు క్రైస్తవులు కానేకారని లేఖనాలు చెప్తున్నాయి. వారందరు క్రైస్తవులనిపించుకొంటున్నవారని ఎరగాలి. క్రైస్తవులుగా చలామణీ అగుచు తాము భ్రమలో ఉంటూ అనేకుల్ని భ్రమపరచువారని గ్రహించాలి. మనమట్టివారముగా ఉండరాదన్నది దేవుని చిత్తము.

**పాపమెక్కడ విస్తరించెనో అక్కడ కృప అపరిమితముగా విస్తరించెను. ఆలాగైన ఏమందుము? కృప విస్తరింపవలెనని పాపమందు నిలిచియుందుమా?★**

క్రైస్తవులు తప్పులు చేయరా? చేయరని నిస్సందేహంగా ఎవరూ చెప్పలేరు. తప్పు వెంబడి తప్పు చేస్తూ జీవించుటను దేవుడు ఒప్పరు. తప్పును దేవుని యొద్ద ఒప్పుకొని విడిచిపెట్టాలి.

**అతిక్రమములు దాచిపెట్టువాడు వర్ధిల్లడు. వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరము పొందును. ★**

పై వాక్యాన్ని తమ బ్రతుకుల్లో కనబర్చువారే వర్ధిల్లుదురని లేఖనం భరోసా ఇస్తుంది. తప్పులు మానవులయొద్ద ఒప్పుకొనుట అనేక గొడవలకు దారితీస్తుంది! గమనించండి.

దేవుడు ఒకనియెడల ఒకరు చేసిన తప్పులను ఒప్పుకోమన్నారు. ఎందుకంటే నా యెడల తప్పుచేసిన వాని తప్పు నాకు తెలుస్తుంది. అలాగే ఎదుటి వాని యెడల నేను చేసిన తప్పు అతనికి తెలుస్తుంది. ఇద్దరికి తెలిసిందే కాబట్టి ఒకర్ని ఒకరు క్షమించుకోమని లేఖనం చెప్తుంది. అన్ని తప్పులు అందరి ఎదుట ఒప్పుకోంటే లోకం ఎంత అశాంతికి లోనవుతుందో దేవుడెరుగని వారు కారు. అందువల్ల వ్యక్తిగతంగా చేసిన తప్పులు వారే దేవుని ఎదుట ఒప్పుకోవాలన్నది గ్రహించండి. లేఖనాలను గ్రహిస్తూ తమ బ్రతుకుల్లో అన్వయించుకొంటూ జీవించు ప్రతివారు దేవుని కృపలో భద్రపరచబడుదురు. దినదినం వర్ధిల్లుదురు. లోకంలో తామెంత చిన్న వారైనా... ధన ధాన్య సంపదలెంత లేకున్నా వారు ప్రకాశిస్తారు. ఆ ప్రకాశం అందరికీ తేటతెల్లంగా తమ బ్రతుకుల్లో కన్పింప జేస్తారు. అట్టి వారు ఏ ప్రాంతంలోనున్నా వారి ప్రతిభ దశదిశలా వ్యాపిస్తుంది. క్రీస్తు యొక్క పరిమళ సువాసన వారిలో నుండి సుదూర ప్రాంతాలకు సహితం వ్యాపిస్తుంది. ప్రియులారా! మీ ప్రతిభ ప్రకాశిస్తుందా? మీలోనుండి క్రీస్తు సువాసన సుదూరప్రాంతాలకు వ్యాపిస్తుందా? కనీసం మీ ప్రాంతంలోనైనా వ్యాపిస్తూ గుభాళిస్తోందా? లేకుంటే దేవునిలో ఉన్నామన్న భ్రమపడుతూ బ్రతుకును నిర్వీర్యంగా వెళ్లదీస్తున్న వారిక్రిందేలెక్క! ఈ కోవలో మీరుంటే దేవుని దృష్టిలో భ్రష్టులే సుమా! మనలో అనేకులు క్రీస్తును నమ్మక ముందు భ్రష్టులన్న సాక్ష్యాలు వింటుంటాం. లోకంలో వారు భ్రష్టులుగా నున్ననూ వారు మార్పుచెందుటకు కారణం లేఖనాల ద్వారా వారు నమ్మిన యేసే. ప్రభువైన యేసే వారిని ఈ లోకంలో భ్రష్టత్వం నుండి విడిపించారని తర్వాతి కాలంలో వారే సాక్ష్యాలు చెబుతుంటారు. అట్టివారిలో నేను నీవు లేక మరెందరో ఉండొచ్చు. అందుకెన్నో ఉదా హరణలు మనకున్నాయి. కానీ క్రీస్తులోనున్న తర్వాత రాను రాను భ్రష్టత్వానికి లోనగు వారిని ఎవరు బాగుచేస్తారు. దేవునిలో అనగా వాక్యంలో భ్రష్టత్వం ఉన్నవారు మరి బాగుపడరు! కాబట్టి మనలో ఎవరూ వాక్యభ్రష్టులుగా ఉండరాదన్నది నా భావన...

**ఆత్మలను రక్షించు శక్తిగల వాక్యమును సాత్వికముతో అంగీకరించుడి. ★**

వాక్యాన్ని ప్రేమించి అనుదినం ఎరుగుతూ బలపడేవారు ఎట్టి పరిస్థితుల్లోను భ్రష్టులవరు. వారిని నడిపించేది, కాపాడేది ఆ వాక్యమే. ఎందుకనగా 'వాక్యమే దేవుడు'.

**ఆ వాక్యమే విశ్వాసులైన మీలో కార్యసిద్ధి కలుగజేయుచున్నది ★**

క్రైస్తవులమైన మనందరిలో కార్యసిద్ధి కలిగేందుకు వాక్యమెరుగుట తప్పని సరి. వాక్యమును ఎరుగుటంటే.. తండ్రియైన దేవునిని, కుమారుడైన యేసుక్రీస్తుని ఎరుగుటయే. తండ్రీ కుమారులను అనుదినం వాక్యం ద్వారా ఎరుగుతూ ధ్యానించు వారికి లోటేం ఉంటుంది? ఉండదు గాక ఉండదు. వాక్యంలోనే దైవోద్దేశాలన్నీ ప్రస్ఫుటంగా కన్పడతాయి. తద్వారా దేవుని మనసెరిగి మసలుకొంటాం. అంతకు మించిన భాగ్యం మరోటుందని నా కన్పించట్లే! మరి మీకూ?

**సకలాశీర్వచనస్తోత్రములకు 'మించిన' నీ ఘనమైన 'నామము' స్తుతింపబడును గాక ★**

చదివారుగా... అన్ని రకాల ఆశీర్వాద వచనాలు, స్తోత్రముల'కంటే' దేవుని ఘనమైన 'నామము' స్తుతింపబడాలని దేవుని చిత్తం. ఆ యన 'నామము' యేసుకి ఇవ్వబడిందని మరో చోట బైబిలు సాక్ష్యమిస్తుంది. యేసే 'వాక్యమని' ఇంకో లేఖనం చెప్తుంది. కాబట్టి వాక్యాసక్తి లేని వారు ఘనతకు పాత్రులవలేరు. వాక్యాన్ని గూర్చి దేవుడు ఇచ్చిన మరో సాక్షాన్ని చదవండి...

**నీ 'నామమంతటికంటే' నీ విచ్చిన 'వాక్యమును' నీవు ' గొప్పజేసి' యున్నావు ★**

తన భక్తునిచే పై లేఖనాన్ని మనందరికి సాక్ష్యంగా దేవుడు వ్రాయించారు. అందువల్ల నేను మరోసారి మీకు తెలియజేస్తున్న దేమనగా..వాక్యాన్ని ప్రేమించండి! ధ్యానించండి!! మిమ్మల్ని కూడా 'గొప్ప' చేసే అవకాశాన్ని దేవునికివ్వండి!!! ప్రభువు మాటచొప్పున ఆయనయొద్ద వాక్యం నేర్చుకుంటూ అనేక దైవలేఖనమర్మాలను,గూఢాంశాలను ఆలవోకగా అనేకులకు వివరించు'భాగ్యాన్ని' మా కుటుంబానికీ ఇచ్చిన 'దేవునికి స్తోత్రము'. నాకు ముందున్న తరము, నా తరము, తరువాతి తరములోను మాబోటి వారిని దేవుడు ఎన్నుకొని తన కార్యాలను చేయించుకోగలరు. అందుకు సాదృశ్యంగా బైబిల్లో గల అనేక భక్తుల జీవితాలు కన్పడతాయి. అట్టి ఆశీర్వాదాన్ని మా కుటుంబంలోను నెరవేస్తున్న 'దేవునికి స్తోత్రము'.

# తెలుసుకుందాం!

## ★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును



❖ ప్రపంచంలో మొట్టమొదటి ఏడు నక్షత్రాల హోటల్ దుబాయ్‌లోని బుర్జ్ అల్ అరబ్.

❖కోటు హ్యాంగర్‌ను మడతలు తీసేసి చువ్వలా చేస్తే అది దాదాపు 44 అంగుళాల పొడవుంటుంది.

❖ మీసమున్న ఆఖరి అమెరికన్ అధ్యక్షుడు టాఫ్ట్.

❖ కొరడాను గాల్లో ఝళిపించినప్పుడు అది శబ్దవేగంకన్నా స్పీడుగా కదులుతుంది.

❖ రాణి ఈగ రోజుకు సగటున 1500 గుడ్లు పెడుతుంది.

❖ శరీరంలో రక్తప్రసారం జరగని ఏకైక భాగం కనుగుడ్డులోని కార్నియా. అది నేరుగా గాలిలోంచే ఆక్సిజన్‌ను గ్రహిస్తుంది.

❖ అప్పుడే పుట్టిన పాండా బరువు నాలుగు ఔన్సులు ఉంటుంది.

❖ మైకేల్‌జాక్సన్‌కి ఇష్టమైన రంగులు ఎరుపు, నలుపు.

❖ 47 మంది జార్లను(రష్యన్ చక్రవర్తులు) క్రెమ్లిన్‌లోనే ఖననం చేశారు.

❖ మ్యూజిక్ ఛానల్ ఎం.టీవీ 1981 ఆగష్టు 1న, సరిగ్గా అర్థరాత్రి 12 గంటల ఒక నిమిషానికి ప్రారంభమైంది.

❖ ప్రపంచం మొత్తంమీద రోజుకు సగటున 33 కొత్త ఉత్పత్తులు మార్కెట్లోకి విడుదలవుతున్నాయి. అందులో 13 చిన్న పిల్లల ఆటవస్తువులే.



❖ బీవర్ పళ్లు ఎంత పదునుగా ఉంటాయంటే... ఒకప్పుడు అమెరికన్ ఆటవికులు తమ వేటకు బీవర్‌పళ్లనే ఆయుధాలుగా(కత్తులు) వాడేవారు.

❖ కార్ల్‌మార్క్స్ ఒకప్పుడు న్యూయార్క్ ట్రిబ్యూన్ పత్రికకు వ్యాసాలు రాసేవారు.




❖ మొజాంబిక్ దేశ జాతీయ జెండాలో ఏకే-47 బొమ్మ ఉంటుంది.

❖ మనిషి ఊపిరితిత్తుల్ని కర్చీఫ్‌లాగా పరిస్తే అది దాదాపు ఒక టెన్నిస్‌కోర్టు వైశాల్యానికి సమానమవుతుంది.

❖ రష్యాలో అమ్మిన తొలి అమెరికన్ ఉత్పత్తి పెప్సీ.

❖ అప్పుడే పుట్టిన జిరాఫీ ఆరు అడుగుల ఎత్తుంటుంది.



❖ పిల్లులకు రెండు జతల స్వరపేటికలు (వోకల్‌కార్డ్స్) ఉంటాయి.



❖ అమెరికాలో కేవలం పెంపుడు జంతువులకోసమే 600కు పైగా శ్మశానాలున్నాయి. అందులో 400 శ్మశానాలు బోలెడంత లాభాలతో నడుస్తున్నాయి.

❖ అమెరికన్ బాస్కెట్‌బాల్ ప్లేయర్ (మాజీ) మైకేల్ జోర్డాన్ ప్రతి మంగళవారం, శుక్రవారం గుండు గీసుకుంటాడు.

❖ ఒకటో ఎలిజబెత్ మహారాణికి బట్టతల ఉంది. 1562లో (29వ ఏట) ఆమెకు పొంగు వ్యాధి వచ్చి పెద్దమొత్తంలో జుట్టు ఊడి అలా అయింది. ఆ విషయం ఎక్కువమందికి తెలియకుండా 80 విగ్గులతో జీవితాంతం మెయింటెయిన్ చేసింది.

❖ వెయ్యి తలవెంట్రుకలు తీసుకొని తాడులాగా పేనితే దాంతో పన్నెండు టన్నుల బరువును పైకి లేపొచ్చు.

❖ మనిషి కాళ్లల్లో 2,50,000 చెమట గ్రంథులు ఉంటాయి.



ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

# ఉప్పు వేయబడిన జీవితము


బిషప్.ఎం.ఎ.పాల్

యెరికో పట్టణపు వారు ఆ పట్టణపు నీళ్ల మంచివి కావని, భూమియు నిస్సార మైనదని ఎలీషాతో చెప్పగా – ఆయన క్రొత్త పాత్రలో ఉప్పువేసి నా యొద్దకు తీసుకొని రండని వారితో చెప్పెను. వారు దాని తీసుకొని రాగా అతడు ఆ నీటి ఊట యొద్దకు పోయి అందులో ఉప్పువేసి – యెహోవా సెలవిచ్చునదేమనగా – **ఆ నీటిని నేను బాగుచేసియున్నాను గనుక ఇక దీనివలన మరణము కలుగకపోవును, భూమియు నిస్సారముగా ఉండదు అనెను. కాబట్టి నేటివరకు ఆ నీరు మంచిదైయుండెను.** 2 రాజులు 2:19–22

యెరికో శపించబడిన పట్టణము. అది లోకం దృష్టిలో అందమైన పట్టణము. దాని ప్రాకారముల పునాదులు 30 అడుగులు లోతుగా వేయబడినవి. ఇశ్రాయేలీయులు **'దేవుని స్తుతిస్తూ'** ఏడు దినములు ఆ పట్టణము చుట్టూ తిరిగినప్పుడు ఏ ఆయుధము ప్రయోగించకుండానే ప్రాకారములు కూలిపోయినవి: వారు ఆ పట్టణమును కాల్చివేసారు. **"స్తుతిలో అంత శక్తి ఉన్నది".** స్తుతించువారి యెదుట సాతానుడు, అతని అనుచరులు నిలువలేరు. దేవుని పిల్లలకు అవరోధముగా ఉన్న ఆ పట్టణము నిర్మూలమైపోయినది.

ఒక వ్యక్తి యొక్క ప్రవృత్తి అతని ఉన్నతిని నిర్ణయిస్తుంది (Attitude determines Altitude). దేవునిని స్తుతించుట ప్రవృత్తిగా గల వ్యక్తి హెచ్చింపబడతాడు. **"నన్ను ఘనపరచువానిని నేను ఘనపరుస్తాను"** (1 సమూయేలు 2:31). **"స్తుతియాగము అర్పించువాడు నన్ను మహిమ పరచుచున్నాడు గనుక నా రక్షణ అతనికి చూపించెదను"** (కీర్తనలు 50:23). స్తుతించువారు దేవుని కాపుదలను అనునిత్యము అనుభవిస్తారు. దావీదు **"నేను ఎల్లప్పుడు దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించెదను"** అని (కీర్తనలు 53:6) చెప్పుచున్నాడు. 'స్తుతించు' ప్రవృత్తి గొర్రెల కాపరియైన దావీదును, మహారాజు స్థాయికి హెచ్చించింది. ఇది స్తుతిలోని ఆశీర్వాదము.

ఎలీషా ఒక భూస్వామ్య కుటుంబానికి చెందిన యవ్వనుడు. దైవజనుడైన ఏలీయా తనను వెంబండించమని చెప్పినపుడు అతడు హృదయపూర్వకంగా వెంబడించాడు. ఏలీయా కలిగియున్న దేవుని అభిషేకాన్ని తాను కలిగియుండాలని కోరుచున్నాడు. అందుకు గుర్తుగా ఏలీయా దుప్పటి తనమీద పడాలని ఆశపడ్డాడు. **"ఆశగల ప్రాణాన్ని తృప్తిపరిచే దేవుడు"** అగ్నిరథములలో ఏలీయా పరమునకు వెళ్ళు చున్నప్పుడు అతని దుప్పటి ఎలీషాపై పడినది. దేవుని ఆత్మ కార్యాలు ఏలీయా కంటే ఎలీషా సేవాజీవితంలో రెట్టింపు జరిగాయి. ఎలీషా దేనికొరకు ఆశపడ్డాడు? తన గురువైన ఏలీయా మీదనున్న దేవుని శక్తికొరకు; మరి మీరు దేనికొరకు అశపడుచున్నారు? ఈ లోక ఐశ్వర్యము పొందుటయే మీ హృదయాలోచనైతే అది ఎప్పుడైనా రెక్కలు ధరించి ఎగిరిపోవచ్చు. ఆత్మ ఫలములు ఫలించుట మీ వాంఛయైతే, అవి చివరివరకు మీలో ఫలించి, మీకు నిత్యజీవాన్ని అనుగ్రహిస్తాయి.

దైవజనుడైన ఎలీషాను యెరికో పట్టణపువారు – ఏలినవాడా! అని సంబోధిస్తున్నారు. ఇది దైవజనుని పట్ల వారికున్న గౌరవానికి సాదృశ్యం. ఈ దినాలలో సేవచేస్తున్న కొందరు దేవునికి బదులుగా మనుష్యులను ఘనపరుస్తూ సాగిపోవుట వలన **"సమాజములో గౌరవాన్ని"** కోల్పోతున్నారు. ప్రజలు ఎలీషాను గౌరవించుటకు కారణమేమి? అతడు మనుష్యుల (రాజుల)ను సంతోషపెట్టుటకు ప్రయత్నించక, దేవుని మాత్రమే ఘనపరిచినందువలన; తన జీవితాన్ని దేవునికి సజీవయాగముగా సమర్పించుకోవటం వలన; ఈ లోక మర్యాదను అనుసరింపకపోవుట వలననే. దేవునిని సంతోసపెట్టువారైతే మిమ్మును బట్టి దేవుడు ఆనందిస్తాడు; అన్యజనులు సయితం మిమ్మును గౌరవిస్తారు.

యెరికో పట్టణపు నీరు చెడిపోయి ఉన్నదని, భూమి నిస్సారమైనదని ప్రజలు ఎలీషాతో చెప్పారు. దీనివలన ప్రజలు ఎంతో వేదన చెందుతున్నారు. ఈ పట్టణము శపింపబడిన అనుభవాలలో కొనసాగుటకు గల కారణమేమి? **"సత్యమును, కనికరమును, దేవుని గూర్చిన జ్ఞానమును దేశమందు లేకపోవుట వలన దేశము ప్రలాపించుచున్నది; దాని పశువులును, ఆకాశ పక్షులును, కాపురస్థులందరును క్షీణించుచున్నారు"** (హోషేయ 3:1–3). పాపము ఆ పట్టణపు అపవిత్రతకు హేతువైంది. అంతట ఎలీషా వారితో – ఒక క్రొత్తపాత్రను తెమ్మని చెప్పుటను గమనించగలము. 'క్రొత్తపాత్ర' శుద్ధీకరించబడిన హృదయమును తెలియజేస్తుంది. పాపపు స్వభావముతో నింపబడిన హృదయమును ప్రభువైన యేసుక్రీస్తు రక్తం మాత్రమే పవిత్రపరచగలదు.

ప్రభువైన యేసుక్రీస్తు – **"మీరు లోకమునకు ఉప్పయి ఉన్నారు"** (మత్తయి 5:13) అన్నారు. ఉప్పు వేయబడిన జీవితము ఎలా ఉంటుంది?

<u>ఉప్పు తన స్వీయ లక్షణాన్ని కోల్పోతుంది:</u>

**"ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను"** (2 కొరింథి 5:17). యేసు ప్రభువును రక్షకునిగా అంగీకరించిన వ్యక్తి దేవుని వాక్యముతో (ఉప్పుతో) నింపబడినప్పుడు అతడు క్రీస్తును ప్రతిబింబింపజేయగలడు; అప్పటివరకు అతనిలో ఉన్న అహంకారము, గర్వము, స్వార్థము, అసూయ, ద్వేషము మొ॥ శరీరకార్యాలు నశించిపోతాయి. అతడు నూతన సృష్టిగా మారి సమాజములో ఇతరులకు తన జీవితం ద్వారా క్రీస్తును ప్రత్యక్షపరచగలడు. ఇంకనూ స్వచిత్తము ఒక వ్యక్తిలో క్రియ చేస్తూ ఉంటే అతడు ఉప్పువేయబడిన (క్రీస్తును కలిగిన) జీవితము కలిగినవాడు కాడు అని గ్రహించవచ్చు. దైవజనుడైన పౌలు దమస్కు మార్గములో క్రీస్తును ఎదుర్కొన్నప్పుడు అతనిలో ఉన్న గర్వము, అహంకారము, ప్రేమహీనత, ద్వేషము హరించిపోయాయి. తాను ద్వేషించిన **"యేసు"** ను **దేవుని కుమారుడని** అనేక ప్రాంతంములలో సాక్ష్యమిచ్చాడు.

<u>ఉప్పు రుచినిస్తుంది:</u>

**క్రొత్త పాత్రలో ఉప్పు తీసుకొనివచ్చి, ఆ నీటి ఊటలో వేయగా నీరు మంచిదైపోయి, భూమి సారము కలిగినదిగా మారెను (2 రాజులు 2:22).** పాపపు ఊబిలో ఉన్నవారు శాపగ్రస్తమైన జీవితాన్ని గడుపుతూ ఉంటారు. వారి ప్రవర్తన అంతయూ అపవిత్రతో నిండియుంటుంది. అలాంటివారు దేవునితోను మానవులతోను సమాధానముగా ఉండలేరు. వారు స్వార్థపరులుగాను, అహంకార స్వభావమును కలిగిన వారుగాను ఉంటారు. అలాంటి వారి జీవతములు వాక్యమయున్న క్రీస్తుతో నింపబడినపుడు అది రుచికరమైన జీవితము అవుతుంది. వారి సాక్ష్యము పరిమళిస్తుంది.

దైవజనుడు చెడిపోయిన ఆ ఊటలో ఎప్పుడైతే ఉప్పు వేసాడో, ఆ నీరు రుచికరముగా మారినది. ప్రజలు అందరూ సంతోషించారు. భూమి సస్య శ్యామలమయింది. ఉప్పు – నీటిని రుచికరముగా మార్చినది. ప్రతి వంటకములోను తగుమాత్రం ఉప్పువేస్తేనే రుచిగా ఉంటుందని అందరికీ తెలుసు. ఉప్పులేని వంటకం రుచినివ్వదు కదా! అలాగే దేవుని వాక్యమైయున్న క్రీస్తు (ఉప్పు) ఒక వ్యక్తి జీవితంలో ప్రవేశించినపుడు అతడు అనేకులకు ఆశీర్వాదకరంగా ఉంటాడు; కారణం మోసకరమైన అతని హృదయమును క్రీస్తు శుద్ధిచేసినందు వలననే. యేసుక్రీస్తు ఎవరి జీవతంలో ప్రవేశిస్తాడో వారిజీవితం ఫలభరితంగా ఉంటుంది. వారు నశించబోవు లోకానికి దీవెనకరముగా ఉంటారు.

<u>ఉప్పు నిరుపయోగమైన దానిని ప్రయోజనకరముగా చేస్తుంది:</u>

**మీ సంభాషణ ఉప్పు వేసినట్లు కృపాసహితముగా ఉండాలి (కొలస్సీ 4:6).** ఈ దినాలలో యేసు ప్రభువును విశ్వసించిన వారి మాటలు, ఆలోచనలు, దర్శనములు ఆయనను మహిమ పరచునట్లు లేకపోవుట శోచనీయం. దేవుని వాక్యముతో మీ హృదయము నింపబడియుంటే మీ ప్రవర్తన, మీ తలంపులు, మీ సంభాషణ దేవుని వాక్యానుసారమైనదిగాను, అనేకులకు ఆదర్శముగాను ఉంటాయి.

ఉప్పు వేయబడిన జీవితము ఇతరుల జీవితాలను ప్రభావితం చేస్తుంది. ఉప్పులేని జీవితం ఇతరులను పాడుచెస్తుంది. మీ సాక్ష్యము సమాజాన్ని ప్రభావితము చేయలేకపోతే, నిస్సారమైన ఉప్పువలె మీరు త్రొక్కివేయబడతారు. అలాంటి దుస్థితి క్రైస్తవులమని చెప్పుకుంటున్నవారికి కలుగకూడదని నా ప్రార్థన.

పెంతెకొస్తు పండుగ దినాన పరిశుద్ధాత్మ దేవుడు మేడగదిలో ఉన్నవారిని దర్శించినపుడు వారు క్రొత్త భాషలు మాట్లాడారు. జీవజలములు వారిలోనుండి ప్రవహించగా 3 వేల జీవితాలకు క్షేమాభివృద్ధి కలిగింది.

<u>**ఉప్పు భద్రపరుస్తుంది:**</u>

**క్రీస్తు యేసునందున్నవారికి ఏ శిక్షావిధియు లేదు (రోమా 8:1).** ఉప్పు ఒక పదార్థమును నిల్వ చేయుటకు దోహదపడుతుంది. ఈజిప్టు లాంటి దేశాలలో మృతదేహాలను (మమ్మీ) భద్రపరచడానికి వాడే పదార్థాలలో ఉప్పు ప్రముఖమైనదిగా చెప్పవచ్చు. నశించిపోయే మానవాళిని క్రీస్తు ఆయన కృపలో భద్రపరుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము కాగా, క్రీస్తును కలిగియున్నవారు నిత్యజీవానికి వారసులవుతారు. క్రీస్తు వారిని అంతం వరకు భద్రపరుస్తాడు. ఆయనకు అప్పగించబడిన దానిని అంతము వరకు కాపాడుటకు శక్తి గలవాడు **(2 తిమోతి 1:12).**

ప్రియులారా! లోకానికి ఉప్పయియున్న మీరు ఆత్మలభారంతో పరుగెత్తాలి. అప్పుడు మీ ప్రయాస, మీ ప్రవేశము వ్యర్థము కాదు. మీ జీవితం రుచికరమైనదిగా, స్వబుద్ధిని ఆధారము చేసికొననిదిగా, నశించిపోతున్న వారిని ప్రభువైన యేసుక్రీస్తు వైపు నడిపించేదిగా, ఇతరులకు క్షేమాభివృద్ధిని కలిగించునదిగా ఉండాలని నా ఆకాంక్ష. దేవుడు మిమ్మును దీవించును గాక!

## ఫిబ్రవరి ప్రాముఖ్యత.. నాడు!

- క్రీ.శ. 1836లో రామకృష్ణ పరమహంస జననం. ఆయన అసలు పేరు గంగాధర్ చటోపాధ్యాయ. — ఫిబ్రవరి 18
- క్రీ.శ. 1473లో భూమి తనచుట్టూ తాను తిరుగుతూ సూర్యుడి చుట్టూ కూడా పరిభ్రమిస్తుందని ప్రతిపాదించిన నికొలస్ కోపర్నికస్ రాయల్ ప్రష్యాలో జన్మించారు. — ఫిబ్రవరి 19
- క్రీ.శ. 1987లో మిజోరం భారతదేశపు 23వ రాష్ట్రంగా, అరుణాచల్‌ప్రదేశ్ 24వ రాష్ట్రంగా అవతరించాయి. — ఫిబ్రవరి 20
- క్రీ.శ. 1878లో కనెక్టికట్(అమెరికా) రాష్ట్రంలోని న్యూహేవెన్ నగరంలో ప్రపంచంలోనే మొట్టమొదటిగా ఓ టెలిఫోన్ డైరెక్టరీ ప్రచురితమైంది. అందులో పేజీల సంఖ్య 1. ఆ నగరంలో ఫోన్ సదుపాయం కలిగిన 50 మంది పేర్లు మాత్రమే అందులో ఉన్నాయి. — ఫిబ్రవరి 21
- క్రీ.శ. 1944లో మహాత్మగాంధీ జీవితభాగస్వామి కస్తూర్బా గాంధీ మరణించారు. — ఫిబ్రవరి 22
- క్రీ.శ. 1893లో 'డీజిల్ ఇంజిన్'ను రూపొందించిన రుడాల్ఫ్ డీజిల్(జర్మన్) దానికి పేటెంటు హక్కులు పొందాడు. — ఫిబ్రవరి 23
- క్రీ.శ. 1739లో కర్నాల్ యుద్ధంలో మొఘల్ చక్రవర్తి ముహమ్మద్ షాను నాదిర్షా ఓడించాడు. అప్పుడు ఢిల్లీ నగరాన్ని దోచుకొని సర్వనాశనం చేసిన నాదిర్షా పోతూపోతూ నెమలిసింహాసనాన్నీ, కోహినూర్ వజ్రాన్నీ వెంట తీసుకువెళ్లాడు. — ఫిబ్రవరి 24
- క్రీ.శ. 1836లో రివాల్వర్‌ను కనిపెట్టిన శామ్యూల్‌కోల్ట్ దానికి పేటెంటు హక్కులు పొందాడు. — ఫిబ్రవరి 25
- క్రీ.శ. 320లో గుప్త సామ్రాజ్యాన్ని స్థాపించిన మొదటి చంద్రగుప్తుడు తన తండ్రి ఘటోత్కచుడి అనంతరం సింహాసనాన్ని అలంకరించాడు. ఈయన పరిపాలనా కాలాన్నే 'స్వర్ణయుగం'గా భావిస్తారు. — ఫిబ్రవరి 26
- క్రీ.శ. 1951లో అమెరికన్ రాజ్యాంగంలో ఇరవైరెండో సవరణకు ఆమోదం లభించింది. దానిప్రకారం ఏ అభ్యర్థీ రెండుసార్లకు మించి అధ్యక్షపదవి చేపట్టకూడదు. — ఫిబ్రవరి 27
- క్రీ.శ. 1918లో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ ప్రతిష్ఠాత్మక రాయల్‌సొసైటీలో సభ్యుడయ్యారు. — ఫిబ్రవరి 28

## చాకిరేవు

-ఎడిటర్

# కులపిచ్చి / మతపిచ్చి! వీళ్లా క్రైస్తవులు?!

ప్రభువును నమ్మాం. పేర్లు మార్చుకున్నాం. ఇంట్లో దేవుళ్ల పటాలు మార్చాం (ఈశాన్య మూల మాత్రం మారలేదు). ఇంకా... ఎన్నో రకాల 'పనికిమాలినవి' మాట్లాడుతూ బిల్డప్‌లిస్తుంటారు. కాని, పెళ్లి సమయానికి వచ్చేటప్పటికి ముస్లిం నుంచి మారామన్న వారు ముస్లింలను, కమ్మకులంవారు కమ్మకులం వారిని, కాపులు కాపులను ఇలా ఏ కులం వారు ఆ కులం వారిని, ఏమతం నుంచి వచ్చిన వారు ఆ మతం నుంచి కన్వర్ట్ అయిన వారినే ఎంచుకొనుటను ఏమనగలం? 'క్రైస్తవులు' అంటే క్రైస్తవులే. దానికి కులమతాన్ని ఆపాదించుట తగదంటున్నారు బైబిల్లో పట్టున్నవారు. కుల, మత పిచ్చిలోపడి కొట్టుమిట్టాడే వీరు నామకార్థ క్రైస్తవులేగాని, నిజ క్రైస్తవులు కాలేరనీ అంటున్నారు. వీరి కుల మతాలు, వాటికి అతీతులైన దేవునికి ఆపాదించే ధైర్యం వారు చేస్తున్నారంటే అందుక్కారణం వారిని నడిపే కాపర్లే అంటున్నారు.

క్రీస్తును పోలి నడుచుకొనుట నేర్పక, వారి ఆలోచనలను దైవాలోచనలను నెరవేర్చే వైపు ప్రోత్సహించకపోవుట కేవలం కాపర్ల స్వార్థమేనంటున్నారు. అందుకే కొన్ని చోట్ల ఆ యా స్వార్థాలకు వారే బలైపోతున్నారని, తుదకు క్రీస్తునే విడచి లోకంవైపు తిరిగిపోతున్నారని లేఖనాల్లో పట్టున్నవారెందరో వేదన చెందుతున్నారు. ఇంత కుల, మత పిచ్చి తమలో ఉంచుకుంటూ తామెంతో గొప్పవారమన్నట్లు వారు చెప్పుకుంటున్న సొంతడబ్బాలు (వారి దృష్టిలో 'సాక్ష్యాలు') వారినే తీర్పు తీరుస్తాయంటున్నారు. ఆ తీర్పుకే ఇప్పటికెందరోలోనై దేవునిచే శిక్షించబడ్డారనీ, అయినా వీరికి బుద్ధి రావటం లేదని విచారాన్ని వ్యక్తపరచేవారెందరో. కొందరైతే ఆ కులం నుంచి మారాం, ఈ మతం నుంచి మారాం అంటూ డబ్బాలు కొట్టుకునే బ్రతికేసేవారు. ఇప్పుడు వారెక్కడున్నారో ఎవరికీ తెలియట్లేదు. ఎక్కడున్నారో చెప్పుకునే ధైర్యం కూడా అట్టి వారికుండక పోవుట కడుశోచనీయం. యేసుని ప్రకటించే వారు ఎక్కడున్నారో! ఎలా బ్రతుకుతున్నారోనన్నది సమాజానికి తేటగా కన్పడాలి. అది యేసు చూపిన, నేర్పిన మాదిరి. క్రైస్తవ జీవితం 'రహస్యం' కాదు. జీవన విధానం అందరికీ తెలిసేలా ఉండాలి. ఇదీ మా జీవితం.. ఇలా మేం సంపాదిస్తున్నాం.. కావాలంటే 'వచ్చి చూడుడి' అనగల సత్తా ఉండాలి క్రైస్తవులు. అట్టి సాక్ష్యాన్ని లోకంలో కలిగున్నవారే క్రైస్తవులు. అంతకు మించిందంతా సాతాను సంబంధీకులదేనంటున్నారు బైబిల్లోగల దేవుని మనసెరిగినవారు.

ఈశాన్య మూలల్లో దేవుని పటాలు, నైరుతి మూలల్లో తాము కూర్చునే లేక పడుకునే గదులను నిర్మించుకునేవారు క్రైస్తవులెట్లవగలరు? అలాగే యేసుని నమ్మి బాప్తిస్మం తీసుకున్న తర్వాత కూడా పిల్లల పెళ్లిళ్లకు తమ కులాన్నుంచి, తమ మతాన్నుంచి మారామన్న వారి సంబంధాలనే వెతికేవారు 'వాటిచే' పాలించబడుతున్నవారే. క్రీస్తు పాలనలో అలాంటివేవీ ఉండవు. అందరు దేవునికి పిల్లలే. అందరిదీ ఒకే త్రోవ. అందు 'పాతవి' ఉండవు. అవి గతిస్తాయి. అంతా 'నూతన సృష్టే'. ఆలోచించాలి! మార్పునొందాలి!! క్రైస్తవులుగా 'లోకంచే' గుర్తించబడాలి!!! ఇది బైబిలు ద్వారా యేసును నమ్ముకున్న వారందరికీ దేవుడు చూపిన, నేర్పిన మాదిరి. అదే మనకాదర్శం. అందుకు 'దేవునికి స్తోత్రము'.

**పరిశుద్ధాత్మున్ని 'పావురము' గా అనగా ఓ 'పక్షి' గా మార్చిన పూర్వతరం వారికి, దాన్నే 'గుడ్డి' గా అనుసరిస్తూ ఇప్పటికీ చెబుతూ, టివిల్లో చూపుతున్న వారిని ఏమనగలం? బైబిల్లో "నా సేవకుని కంటే 'గుడ్డివాడెవడు' అని దేవుడన్నట్లు" మనం అనగలం! ఇంకా ఏమనగలమో బ్రదర్ వైకెయార్ రాబోయే 'క్రైస్తవనాడు' పేపర్లలో వివరిస్తారు ఆ యా బోధకుల(?) ఫోటోలతో సహా! చదివి వీలున్నంత మందితో ఆ యా విషయాలు పంచుకోవాలని కోరుతున్నాం - వాక్యాసక్తిపరులు, తెలుగు రాష్ట్రాలు.**

---

**కొత్తబట్టలు (ఫ్యాంట్స్, షర్ట్స్ & చీరలు మొదలగునవి) మిమ్మల్ని అడిగిందెవరు?**

## కొత్త బట్టలు పంచే వారికో మాట!

## మీ బట్టలు తీసుకున్నవారికి ధన నష్టం కలిగిస్తే ఏం లాభం?

కొన్ని సందర్భాల్లో కొందరు నూతన వస్త్రాలను పాస్టర్లకు, సువార్తికులకు, విశ్వాసులకు పంచుట తెలిసిందే. ఓ రకంగా అది మంచిదే! నాసిరకం బట్టలు పంచేవారి వల్లే తీసుకున్న వారికి ధననష్టం. బట్ట కంటే కుట్టుకూలీ ఎక్కువ ఇప్పుడు. తీసుకున్న వారి కుట్టుకూలీ పోతుంది నాసిరకం బట్టల వల్ల. **బట్టలతో పాటు కుట్టుకూలి ఇవ్వని వారు బట్టల్ని పంచకపోవుటే మేలు.**

శ్రేష్ఠమైనవే ఇతరులకు కానుకలివ్వాలని ఎరిగిన క్రైస్తవుల్లో ఎందరు మంచి బట్టలు ఇస్తున్నారు? ఆలోచించాలి! మెహర్బానీ కోసం బట్టలు పంచినా, పంచాలి కదాయని పంచినా ప్రయోజనం ఉండదు. ధరించేవి ఓ రకం.. పంచేవేమో చౌకబారువి. ఇదేం న్యాయం? దేవుడు అలాగేనా చెప్పారు? లేక దేవుని ఉద్దేశాలను వారికి ఎవరూ నేర్పుటలేదా? నేర్పినా అంత డబ్బు వృధా చేయడం మంచిది కాదనుకుంటున్నారా? అలాంటి పిసినార్లు. దైవ మనస్సు కలిగిలేనోళ్లు బట్టలు పంచుట మానేస్తే మంచిదన్న వాక్యమెరిగిన వారి మాట వినుట వారికే మేలు. లేకుంటే.. **'తగినదానికంటే తక్కువ ఇచ్చి లేమికి వచ్చు వారు కలరు'** అన్న దేవుని మాటే వారి యెడల తీర్పు తీరుస్తుంది. **'జీవంగల దేవుని చేతిలో పడుట భయంకరం'** అంటోంది మరో వాక్యం.. జాగ్రత్త సుమా! మీరట్టి కోవలో ఉంటే ఇకపైనైనా జాగ్రత్త పడతారనే ఈ వివరణ. అనేకమందికి నాసిరకం బట్టలు పంచి కుట్టుకూలి రూపాన వారికి ధన నష్టం కలిగించుట మానాలి. అనేకమందికి బదులు ఇవ్వగలిగినంత మందికి మంచి వస్త్రాలు కుట్టుకూలితో సహా ఇవ్వడం మంచిదన్న హితవు వినుట శ్రేయస్కరం. అలా ఇస్తే తీసుకున్నవారు సంతోషిస్తారు.. మీ కోసం ప్రార్థనా చేయకమానరు. నాసిరకంతో వారు నా నా ఇబ్బందులు పడతారు. అవి మీకు శాపాల్నే తేగలవు అన్నది వాక్యంలో పట్టున్నవారి వివరణ.

**అనేకమందికి బదులు ఇవ్వగలిగినంత మందికి మంచి వస్త్రాలు కుట్టుకూలితో సహా ఇవ్వడం మంచిదన్న హితవు వినుట శ్రేయస్కరం. అలా ఇస్తే తీసుకున్నవారు సంతోషిస్తారు.. మీ కోసం ప్రార్థనా చేయకమానరు. నాసిరకంతో వారు నా నా ఇబ్బందులు పడతారు. అవి మీకు శాపాల్నే తేగలవు అన్నది వాక్యంలో పట్టున్నవారి వివరణ.**

---

# నిత్యనివాసం



శ్రీమతి డి.వివేకవతి.జో.
అధ్యక్షులు : తెలుగు బాప్టిస్ట్ చర్చ్
నెల్లిమర్ల, విజయనగరం.

పరలోకమే - నా పౌరసత్వమున్నదేశము - పవిత్రులుండునదె -
నా నిత్య నివాసము.
పరముజీవమునిచ్చు - పరమానందమొసగుదేశం -
నా నిత్య నివాసము.
పసిడి సౌధాల - ప్రదీప్తకాంతులున్నదేశం - నా నిత్య నివాసము.
పరిశుద్ధులైన వారుండుదేశం - క్రీస్తుతో కూడ నిత్య రాజ్యమ్ము
సేతురచట అదె - నా నిత్య నివాసము.
పరిశుద్ధ పట్టణం - నా దేశం - నూతన యెరుషలేం - నా నిత్య నివాసము
పట్టణ పునాదులు - పండ్రెండు ముత్యములతో కట్టబడిన నా దేశము - నా నిత్య నివాసము
ప్రభావము - ఘనత - మహిమ - నిత్యము - గొఱ్ఱెపిల్ల క్రీస్తుకే నంచు పొగడబడుచున్న దేశము -
నా నిత్యనివాసము
ఫలములున్నదేశం - అవి నిత్యజీవఫలములు - నిత్యముండునదె - నా నిత్యనివాసము
పరలోకమందున్న నా దేవుని మహిమ గలది నా దేశం - ధగ ధగ మెరియు రత్నములుండునదె - నా
నిత్యనివాసము
ప్రకాశించుటకు -సూర్యుడు చంద్రుడుండని దేశం గొఱ్ఱెపిల్ల దీపకాంతి నిత్యముండునచుట అదె
- నా నిత్య నివాసము
ప్రభువులకు ప్రభువు - రాజులకు రాజు - సత్యవంతుడున్నదేశం - నా నిత్య నివాసము
ప్రభువే - ప్రకాశించుదేశం - యుగయుగములు - నిత్యముండునది నా దేశం
- నా నిత్య నివాసం.

---

## ...ఇవా దేవుని సేవలు?!

**● చర్చి కడిగితే సేవ? ● చర్చిలో కుర్చీలు, చాపలు వేస్తే సేవ?**

**● వాల్‌పోస్టర్లు అంటిస్తే సేవ? ● మీటింగుల పాంప్లెట్స్ పంచడం సేవ?**

ఇలా సేవంటూ లేఖనాల్లో అవగాహనలేని వారిని, అమాయకుల్ని, యవ్వనస్థులైన స్త్రీలను, యువతను వాడుకొంటూ తమ పబ్బం గడుపుకుంటున్న పాస్టర్లు ఉండుట దౌర్భాగ్యం. పాస్టర్ల కుటుంబాల్లో పిల్లలు, స్త్రీలు, యవ్వనస్థులు మాత్రం ఆ సేవలు(?) చేయరు! వారికి ఆ సేవల ద్వారా లభించే ఫలితం అక్కర్లేదా అని ఆ యా సంఘటనలను, తద్వారా వీధుల్లో జరిగే చర్చలను చూస్తున్న, వింటున్న అనేకమంది బాధపడుతున్నారు. ఆ పాస్టర్లు చేస్తుంది లేఖనానుకూలమా అని ప్రశ్నిస్తున్నారు. దీనికి అటువంటి పాస్టర్లేం చెబుతారో మరి! - బ్రదర్ వైకెయార్

# పిరికితనము



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

భయము, పిరికితనము ప్రతి మానవునిలో స్వాభావికముగా ఉంటాయి గాని దైవశక్తి ద్వారా వాటిని జయించాలి. పిరికితనము నీలో ఉంటే నిన్ను బలహీనుడిగా, చేతకానివాడిగా, అనమర్ధుడిగా చేస్తుంది. అందుకే నీలో నుండి పిరికితనము తొలగించుకోవాలి. కొందరు ప్రతి విషయమునకు భయపడుతుంటారు. పిరికివాడు దినమునకు వెయ్యిసార్లు చస్తాడట. విశ్వాసి పిరికివాడుగా ఉండకూడదు. దేనికీ భపడకూడదు. దేవుడు మనకు శక్తియు ప్రేమయు ఇంద్రియ నిగ్రహముగల ఆత్మనే యిచ్చాడుగాని పిరికితనముగల ఆత్మనివ్వలేదు.

**'దేవుడు మనకు శక్తియు ప్రేమయు, ఇంద్రియ నిగ్రహమునుగల ఆత్మనే యిచ్చెను గాని పిరికితనముగల ఆత్మ నియ్యలేదు.'** - 2తిమోతి 1:7.

నీ వ్యక్తిగల జీవితములో, కుటుంబ జీవితములో, సేవా జీవితములో సమర్ధవంతముగా ఉండాలంటే పిరికితనమును తొలగించుకోవాలి. దేవునిబట్టి ధైర్యము తెచ్చుకోవాలి. దేవుని వాగ్దానములు, మాటలు జ్ఞాపకము చేసుకోవాలి. ఎప్పుడైతే దేవునిబట్టి ధైర్యము తెచ్చుకుంటావో అప్పుడు దేవుని శక్తి నిన్ను ఆవరిస్తుంది. మనము ఓడిపోయిన వారముగా ఉండము గాని అన్నిటిలో అత్యధిక విజయము పొందుతాము. పరిశుద్ధాత్మ దేవుడు నీకు సహాయకుడిగా ఉండి నిన్ను బలపరుస్తాడు.

దావీదు భక్తుడు అతడికి కలిగిన శ్రమలో ఏడ్చుటకు శక్తిలేనంత బిగ్గరగా ఏడ్చాడు కాని తిరిగి దేవుని బట్టి ధైర్యము తెచ్చుకున్నాడు. శక్తి పొందాడు. అందుకే **'నేను యెహోవాయొద్ద విచారణచేయగా ఆయన నాకుత్తరమిచ్చెను. నాకు కలిగిన భయములన్నిటిలోనుండి ఆయన నన్ను తప్పించెను.'**- కీర్తనలు 34:4 అని అంటున్నాడు.

అన్యజనులకు సజీవుడైన జీవముగల నిజదేవుడు లేడు. దేవుని వాక్యము లేనందున సమస్యలతో తడబడతారు. శ్రమలలో దిక్కుతోచక వాటిని ఎదుర్కొనే మనోబలము, ధైర్యము లేక ఆత్మహత్య చేసుకుంటారు. పిరికివారే ఆత్మహత్య చేసుకుంటారు. ఆత్మహత్య పాపము. వారికి జీవితములో ఎదురయ్యే సమస్యలు తట్టుకోవడానికి శక్తి ఉండదు. రక్షింపబడిన దేవుని బిడ్డలకు, విశ్వాసులకు దేవునియందు గొప్ప నిరీక్షణ ఉంది. శ్రమలలో దేవుడు తోడైయుండి ఆ శ్రమలనుండి నిన్ను విడిపిస్తాడు. దేవుని సెలవు లేకుండ మన జీవితములో ఏదీ సంభవించదు. దేవుని ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి సమస్తము సమకూడి జరుగుతాయి. గనుక దేనికీ భయపడే అవసరములేదు. దేవుని సెలవు లేకుండా నీ తలవెంట్రుకలలో ఒక్కటైనను నేలరాలదు. కాబట్టి నీ విశ్వాసయాత్రలో ధైర్యముగా ముందుకు సాగాలి.

**'నాయందు మీకు సమాధానము కలుగునట్లు ఈ మాటలు మీతో చెప్పుచున్నాను. లోకములో మీకు శ్రమ కలుగును; అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించి యున్నాననెను.'**

- యోహాను 16:33

ఒకసారి వార్తాపత్రికలో ఒకవార్త చదివాను. తల్లి, ఇద్దరు ఆడపిల్లలతో పెద్ద భవనములో ఉంటున్నారు. వారు ధనవంతులు. వారికి ఏ కొదువలేదు. కొద్ది కాలము క్రితము ఆ యింటి యజమానుడు గుండెపోటుతో మరణించాడు. అప్పటి నుండి వారు భయభ్రాంతులకు లోనై పిరికితనముతో ఇంటినుండి బయటకు రాకుండ ఎవరితో కలువకుండ తలుపులు బిగించుకొని లోపలే ఒంటరిగా ఉండేవారు. ఇంట్లో ఉన్న చెత్త కూడ బయట పడవేసేవారు కాదట. ముగ్గురూ ఆహారం లేకుండ కృంగిపోయి చివరకు చనిపోయారు. పిరికితనమనే దయ్యపు ఆత్మచేత బందీలయిపోయి చనిపోయారు. ఇరుగు పొరుగువారు వారు కనబడటము లేదనుకుంటుండగా ఆ భవనము నుండి కుళ్ళిపోయిన మురుగువాసన వస్తుండగా వెళ్లిచూస్తే వారి దేహములు కుళ్ళిపోయి వాసన కొడుతున్నాయి. వారు తమ సూసైడ్‌నోట్‌లో మాకు అన్నీ ఉన్నాయి గాని జీవితములో బ్రతికే ధైర్యము లేదని వ్రాసారట. పిరికితనముతో ప్రాణములు తీసుకున్నారు. దేవుని కలిగిన మనమెంత ధన్యులము! ఎంతో మంది రక్షింపబడిన దేవుని బిడ్డలు వారి భర్తలను కోల్పోయినా అధైర్యపడక నిరాశ, నిస్పృహలకు లోనవకుండ; నన్ను సృష్టించినవాడు నాకు భర్తయై యున్నాడని ధైర్యము తెచ్చుకొని జీవిత ప్రయాణములో ముందుకు సాగిపోతున్నారు. తల్లి దండ్రియై పిల్లలను పోషిస్తున్నారు. దైవకార్యములు చేస్తున్నారు. విశ్వాసముతో సాగిపోతున్నారు.

దేవుడు నీకు సేవా దర్శనమిస్తే కావలసిన వనరులనిస్తాడు; కుటుంబమునిస్తే దానిని చక్కగా నడిపించే శక్తి, సామర్ధ్యమునిస్తాడు. పిల్లలను ఇస్తే వారిని పోషిస్తాడు. నీ మధ్య నీ పిల్లలను ఆశీర్వదిస్తాడు. నీకు ఏ కీడు తగులదనే విశ్వాసముతో ధైర్యముగా ఉండాలి. యేసుప్రభువు పునరుత్థానుడై ఆరోహణమగునప్పుడు - మీరు పరిశుద్ధాత్మ శక్తిని పొందే వరకు యేరూషలేములో కనిపెట్టి యుండుమని శిష్యులకు చెపుతాడు. ఎందుకంటే పరిశుద్ధాత్మ శక్తి లేకపోతే ఓడిపోతాము. సేవ చేయాలన్నా, సంఘము నడిపించాలన్నా, కుటుంబమును నడిపించాలన్నా నీకు పరిశుద్ధాత్మ శక్తి ఎంతో అవసరం. నీ జీవితములో ఎదురయ్యే నిందలు సహిస్తూ, అవమానములు భరిస్తూ, ఆటంకములు పడద్రోస్తూ ధైర్యముగా దేవుని చిత్తము నెరవేర్చాలంటే పరిశుద్ధాత్మతో నింపబడాలి. మనుష్యులు పెట్టే నిందలకు భయపడితే ముందుకు సాగలేవు. పిరికితనము నీలో ఉంటే ఏ పని చేయలేవు. ఉపద్రవములు, నిందలు, హింసలు, కరవు, రోగము ఏదైనా ధైర్యముగా ఎదుర్కోవాలి. కొందరికి అనారోగ్యత సంభవిస్తే ఈ రోగము చంపివేస్తుందని భయపడతారు. భయపడకుండ ప్రార్థన చేయాలి. స్వస్థత దేవునియొద్ద నుండే వస్తుంది. సర్వశక్తిగల దేవుడు, స్వస్థపరచే దేవుడు చిన్న రోగమైన, పెద్ద రోగమైన నిన్ను స్వస్థపరుస్తాడు. ఆయనకు అసాధ్యమైనది, ఆయన శక్తికి మించిన కార్యమేదీ లేదని గ్రహించాలి. ధైర్యముగా ఉండాలి. సమస్యల నుండి తప్పించుకొని పారిపోవడము కాదు. కాని సమస్యలలో ధైర్యముగా నిలబడి వాటిని పరిష్కరించుకొనే శక్తిని పొందాలి. ఈ లోకములో మీకు శ్రమ కలుగుతుంది. అయినను ధైర్యము తెచ్చుకొనుడి; లోకమును జయించిన జయశాలియైన ప్రభువు మనతో ఉండగా భయమెందుకు? పిరికివాడు దేవుని కయిష్టులు. పిరికివాడు దేవుని రాజ్యములో ప్రవేశించరు. కాబట్టి క్రీస్తు యొక్క మంచి సైనికునివలె ధైర్యముతో ముందుకు సాగాలి.

**'క్రీస్తుయేసు యొక్క మంచి సైనికునివలె నాతోకూడ శ్రమను అనుభవించుము.'** - 2తిమోతి 2:3. అని అపొ.పౌలు తన ఆత్మీయ కుమారుడైన తిమోతిని ఆదేశిస్తున్నాడు. సైనికులు ఏ విధముగా దేశరక్షణ కొరకు పోరాడటానికి సిద్ధముగా ఉంటారో అలాగే విశ్వాసులు ప్రభువు యొక్క మహాశక్తిని బట్టి అపవాదిని ఎదురించుటకు క్రీస్తు యొక్క మంచి సైనికుని వలె పోరాడుతూ ధైర్యముగా సాగిపోవాలి.

**'పిరికివారును, అవిశ్వాసులును, అసహ్యులును, నరహంతకులును, వ్యభిచారులును, మాంత్రికులును, విగ్రహారాధకులును, అబద్ధికులందరును అగ్నిగంధకములతో మండుగుండములో పాలుపొందుదురు; ఇది రెండవ మరణము.'** - ప్రకటన 21:8.

నరకమునకు వెళ్లేదారి జాబితాలో మొదట పిరికివారే ఉన్నారు. పిరికివారు అగ్నిగంధకములతో మండు గుండములో పడతారు. దేవుని దృష్టిలో పిరికితనము మహాపాపము. గొప్పదేవుడిని కలిగియుండి, పిరికివారుగా ప్రతి విషయమును అనుమానిస్తే దేవునికి వ్యతిరేకముగా పాపము చేసినట్లే అవుతుంది. దేవునిపై అచంచలమైన విశ్వాసముంటే నీలో పిరికితనముండదు. అసాధ్యమైన కార్యములను కూడ దేవుడు సాధ్యపరుస్తాడు అని నమ్మాలి. దేవుడి చిత్తానుసారమైన ప్రతి ప్రార్థనకు ఆయన జవాబిస్తాడని విశ్వసించి, ప్రార్థించాలి.

'ప్రియులారా, మిమ్మును శోధించుటకు మీకు కలుగుచున్న అగ్నివంటి మహాశ్రమనుగూర్చి మీకేదో యొక్క వింత సంభవించునట్లు ఆశ్చర్యపడకుడి. క్రీస్తు మహిమ బయలుపరచబడినప్పుడు మీరు మహానందముతో సంతోషించు నిమిత్తము, క్రీస్తు శ్రమలలో మీఉ పాలివారై యున్నంతగా సంతోషించుడి. క్రీస్తు నామము నిమిత్తము మీరు నిందపాలైనయెడల మహిమస్వరూపియైన ఆత్మ, అనగా దేవుని ఆత్మ, మీమీద నిలుచుచున్నాడు గనుక మీరు ధన్యులు.' - 1పేతురు 4:12-14

ఈ లోకములో శ్రమలు తప్పక కలుగుతాయి. శ్రమలలో పిరికితనముతో భయపడక ధైర్యముగా ఉండాలి. దేవుడు శ్రమలలో మనలను ఒంటరిగా వదిలిపెట్టడు. షద్రకు, మేషాకు, అబేద్నెగోలను అగ్ని గుండములో పడవేసినప్పుడు నాలుగవ వ్యక్తిగా దేవుడు వారి మధ్య ఉండి అగ్నివాసన అంటకుండ వారిని కాపాడాడు. దేవుని బట్టి విశ్వాసులు ధైర్యము తెచ్చుకోవాలి. ప్రతి దానికి భయపడవద్దు. భయపడుట వలన మనుష్యులకు ఉరి వస్తుంది. యెహోవాయందు నమ్మకముంచువారు సురక్షితముగా ఉంటారు. ఏది జరుగుతుందని నీవు భయపడతావో అదే నీకు జరుగుతుంది. జాగ్రత్త!

**'ఏది వచ్చునని నేను బహుగా భయపడితినో అదియే నాకు సంభవించుచున్నది. నాకు భీతి పుట్టించినదే నామీదికి వచ్చుచున్నది.'** - యోబు 3:25.

మనము దేవునికే భయపడాలి. మరి దేనికీ భయపడకూడదు. పిరికివాడు రోజుకు వెయ్యిసార్లు చనిపోతాడు గాని నీతిమంతుడు, ధైర్యవంతుడు ఒక్కసారే చనిపోతాడు. విశ్వాసులకు మరణము కూడ పరలోకమునకు వెళ్లడానికి మార్గమైపోతుంది. శరీరము మట్టిలో కలిసిపోతుంది గాని ఆత్మ దేవుని యొద్దకు వెళుతుంది. విశ్వాసి మరణమునకు భయపడకూడదు.

ఒకరోజు ఒక తల్లి నాకు ఫోన్ చేసి - అమ్మా, మీరు నా కొరకు ప్రార్థించాలి, నేను చనిపోతానేమోనన్న భయం నన్ను కృంగదీస్తుంది అని భయపడుతూ చెప్పింది. నేను గృహమునకు వెళ్లి తలుపు తట్టినప్పుడు పనిమనిషి తలుపు తీసింది. ఆ తల్లి బెడ్‌రూమ్‌లో ఒక మూలకు భయముతో వణికిపోతు కూర్చొని యున్నది. ఆమెకు భర్త లేడు. పిల్లలు ఉద్యోగరీత్యా దూరముగా ఉంటున్నారు. ఈ తల్లి ఎందుకు భయపడుతుందంటే - నేను చనిపోతే నా ఆస్థి అంతా ఎవరి వశమవుతుంది? నాకెవరూ లేరు నేను ఒంటరిగా ఉన్నానని దిగులుపడుతుంది. నేను నూనెరాసి ప్రార్థించి ఆమెను కౌన్సిలింగ్ చేశాను. దేవుడు ఆమెకు విడుదల ఇచ్చాడు. దేవునికి స్తోత్రం! దేవుడు ఈ లోకమునకు వెలుగుగా ఉండాలని విశ్వాసులను నియమించాడు. ప్రార్థనతో దేవుని వాక్యముతో ఇతరులలో ఉన్న భయమును పారద్రోలాలి గాని మనమే భయపడితే ఎలా? పిరికివారు దేవుని శక్తిని ఆశ్రయించరు గాని కలవరముతో మంత్ర శక్తుల తట్టు, శకునగాండ్ర తట్టు తిరుగుతుంటారు. అయ్యో, అట్టివారికి శ్రమ అని దేవుని వాక్యములో ఉంది. యెహోవాను విడిచి వేరొకని అనుసరించువారికి శ్రమలు విస్తరిస్తాయి. కాబట్టి పిరికితనము నీలో ఉంటే తొలగించుకోవాలి. దేవుడు మనకు శక్తియు ప్రేమయు ఇంద్రియ నిగ్రహముగల ఆత్మ నిచ్చాడు.

పిరికివారు పరిశుద్ధాత్మతో నింపబడితే దేవుని కొరకు గొప్ప కార్యములు చేస్తారు. పేతురు యేసుప్రభువుతో $3^{1/2}$ సంవత్సరాలు నడిచాడు గని ప్రభువు సిలువ దగ్గర నిలువలేక యూదులకు భయపడి పారిపోయాడు. ప్రభువు ఎవరో నాకు తెలియదు, నేను అతనిని ఎరుగనే ఎరుగనని ముమ్మారు బొంకాడు. ప్రభువు పునరుత్థానుడయ్యాడని మరియ చెప్పినప్పుడు సమాధి దగ్గరకు వచ్చి చూసి వెళ్లిపోతాడు. ప్రాణభయముతో దాగియుంటాడు. అలాంటి పిరికి పేతురు పరిశుద్ధాత్మ చేత నింపబడినప్పుడు అనేకమైన గొప్ప కార్యములు చేశాడు. ఏ యూదులకు భయపడి పారిపోయాడో ఆ యూదులకు ధైర్యముగా సువార్త ప్రకటించాడు. పేతురు ప్రసంగమునకు ఐదువేల మంది రక్షింపబడ్డారు. యేసుక్రీస్తు నామములో తప్ప మరి ఏ నామములో రక్షణ లేదని నిర్భయముగా ప్రకటిస్తున్నాడు. ప్రభువు కొరకు హతసాక్షిగా మారిపోయాడు. సిలువ దగ్గర నిలబడటానికి భయపడినవాడు ప్రభువు కొరకు తలక్రిందులుగా సిలువ వేయబడ్డాడు. పరిశుద్ధాత్మతో నింపబడితే దేవుకీ భయపడవు. పరిశుద్ధాత్మ సహాయం ద్వారా గొప్ప కార్యములు చేస్తావు.

**'యెహోవా దూత వచ్చి అబీయెజ్రీయుడైన యోవాషునకు కలిగిన ఒఫ్రాలోని మస్తకి వృక్షము క్రింద కూర్చుండెను. యోవాషు కుమారుడైన గిద్యోను మిద్యానీయులకు మరుగైయుండునట్లు గానుగచాటున గోధుమలను దుళ్లగొట్టుచుండగా, యెహోవా దూత అతనికి కనబడి - పరాక్రమముగల బలాఢ్యుడా, యెహోవా నీకు తోడైయున్నాడని అతనితో అనగా.'** - న్యాయాధి. 6:11,12

దేవుని చేత ఏర్పాటైన గిద్యోను శత్రువులకు భయపడి గానుగ చాటున గోధుమలను దుళ్లగొడుతున్నాడు. శత్రువులను ఎదుర్కొనే ధైర్యము లేక పిరికివాడుగా ఉన్న గిద్యోనుకు యెహోవా దూత కనబడి పరాక్రమము గల బలాఢ్యుడా అంటూ పిలుస్తున్నాడు. యెహోవా అతనికి తోడైయున్నాడు. గనుక అతడు బలాఢ్యుడే. ఆయన బలహీనులకు బలమిచ్చే దేవుడు, శక్తిహీనులకు బలాభివృద్ధి కలుగజేసేవాడు. అందుకే నీ బలహీనతల తట్టుకాక దేవుని బలము తట్టుచూడాలి. అందుకే అపొ.పౌలు - నన్ను బలపరచువానిని బట్టి నేను సమస్తము చేయగలను అంటున్నాడు. కావున దేనికీ భయపడక ధైర్యముగా ఉండాలి.

ఏలీయా ప్రవక్త యెజెబెలు రాణికి భయపడుతున్నాడు. ఆమె అతని ప్రాణము తీస్తానని బెదిరిస్తుంది. ఏలీయా ప్రార్థన చేస్తే ఆకాశము నుండి అగ్ని దిగివచ్చింది. 3 1/2 సంవత్సరాలు వర్షము కురువకుండ ఆగిపోయింది. తిరిగి ప్రార్థించినప్పుడు వర్షము కురిసింది. ప్రకృతి మీద అధికారముగల గొప్ప ప్రవక్త ఒక స్త్రీకి భయపడి పారిపోతున్నాడు.

**'తాను ఒక దినప్రయాణము అరణ్యములోనికి పోయి యొక బదరీవృక్షముక్రింద కూర్చుండి, మరణాపేక్షగలవాడై - యెహోవా, నా పితరులకంటె నేను ఎక్కువవాడను కాను; ఇంతమట్టుకు చాలును, నా ప్రాణము తీసికొనుము అని ప్రార్థనచేసెను.'**

- 1రాజులు 19:4

అంత గొప్ప ప్రవక్త ఇక చాలు నా ప్రాణము తీసుకోమని ప్రార్థన చేస్తున్నాడు. కాని దేవుని దూత అతని యొద్దకు వచ్చి ఆహారము ఇచ్చి అతనిని బలపరచి నీ శక్తికి మించిన ప్రయాణము నీకు సిద్ధముగా ఉంది. భయపడకుమని అభయమిచ్చి, ధైర్యపరుస్తాడు. ఒక్క పూట ఆహారము వలన 40 దినములు ప్రయాణము చేయడానికి దేవుడు శక్తి నిచ్చాడు. నిన్ను బట్టి కాదు నీలోనున్న దేవుని బట్టి ధైర్యము తెచ్చుకొని ముందుకు సాగాలి. నా ప్రాణము తీసుకో, చస్తే బాగుండు అని పిరికివారే అంటారు. అలాంటి పిరికి మాటలు పలుకకుండ నీ దేవుడెంత గొప్పవాడు, ఆయన శక్తి ఎంత గొప్పదో తలచుకొని అట్టి దేవుని కలిగిన నీవు ధైర్యముగా ఉండాలి. పిరికితనమును తొలగించుకోవాలి.

# మరనాత వేద పాఠశాల హైదరాబాదు



డా॥ నిరీక్షణ కంచర్ల
డైరెక్టర్ – మరనాత వేద పాఠశాల



రెవ. గుళ్ళపల్లి మోజెస్ చౌదరి
వ్యవస్థాపక అధ్యక్షులు – మరనాత విశ్వాస సమాజము

ఈ క్రింది కోర్సులు ATA ద్వారా గుర్తించబడినవి

| కోర్సు | అర్హత | వ్యవధి |
| --- | --- | --- |
| Dip.Th | 10th పాస్ | 2 సం॥లు |
| B.Th | ఇంటర్ పాస్ | 3 సం॥లు |

తెలుగు మరియు ఆంగ్ల భాషలలో విద్యా బోధన





అడ్మిషన్లు జరుగుచున్నవి వెంటనే సంప్రదించండి

దరఖాస్తులు మాకు చేరవలసిన ఆఖరు తేది జూన్ 4, 2016

ఆశక్తి గల వారు వెంటనే 100 రూ M/O పంపి సీటు రిజర్వు చేసుకొనగలరు


స్త్రీలకు ప్రత్యేక వృత్తి విద్యా కోర్సులు

చేతి పనులు ఎంబ్రాయిడరి పెయింటింగ్ కంప్యూటర్ టైలరింగ్

డైరెక్టర్
మరనాత వేద పాఠశాల
రాఘవేంద్రనగర్, కూకట్‌పల్లి
హైదరాబాద్ - 530072
ఫోన్: 9052 772252, 9866 111064


బిషప్ ఎం.ఎ.పాల్ ఆధ్వర్యంలో

# పాస్టర్స్ ఫెలోషిప్



వాక్యమందిస్తున్న బిషప్ ఎం.ఎ.పాల్, తర్జుమా చేస్తున్న బ్రదర్ గోపి

విశాఖపట్నం : బిషప్ ఎం.ఎ.పాల్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9న క్రైస్ట్ చర్చ్ నందు పాస్టర్స్ ఫెలోషిప్ జరిగింది. ఈ ఫెలోషిప్‌లో స్థానిక నాయకులు, కాపర్లు పాల్గొన్నారు. బిషప్ ఎం.మోహనరావు, రెవ.విన్సెంట్ జెకర్యా, రెవ.భాస్కరరాజు, పాస్టర్ వరప్రసాద్, రెవ.సుధాకర్ పాల్ తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు. బిషప్ ఎం.ఎ.పాల్ వాక్యమందించారు. బోధతో కాపర్లకు అవసరమైన హెచ్చరికలూ చేసారు.



బిషప్ ఎం.మోహనరావు



రెవ.విన్సెంట్ జెకర్యా



పాస్టర్ వరప్రసాద్



రెవ.సుధాకర్ పాల్



## టి వి బోధకుల్లారా..!

విశ్వాసుల్ని కనీసం ప్రార్థనైనా చేసుకోనివ్వరా?! మీకు చెబితే అదీ మీరే చేసేస్తారా? వారి గొంతును చనిపోయేవరకు దేవునికి వినబడనివ్వరా? యేసు తన శిష్యులకు ప్రార్థన నేర్పారన్నది మరిచారా? మిమ్మల్నే గ్రుడ్డిగా నమ్మే విశ్వాసులకు ప్రార్థన చేసుకోమని ఇంకెప్పుడు చెబుతారు? అలా చెబితే మీ ఆదాయం పోతుందన్న వ్యాపారాత్మక ధోరణి మీచే అలా చెప్పనివ్వట్లేదా

– బ్రదర్ వైకెయార్ (మరింత విశ్లేషణ తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో)


విశాఖలో

# 2 సం॥ల బైబిలు తర్ఫీదు!

సమయం :
ఉదయం 9 గం॥ల నుంచి సాయంత్రం 4:30 గం॥ల వరకు

మార్చి 8,9 తేదీల్లో క్లాసులు జరుగును

వాక్యంలో లోతైన విషయాలయందు ఆసక్తి ఉన్నవారికి మాత్రమే!

క్లాసులు : ప్రతీ నెలకు 2 రోజులు మంగళ / బుధ వారాల్లో మాత్రమే క్లాసులు మొదలైన తర్వాత జాయిన్ అయ్యే అవకాశం ఉండదు.

అధ్యాపకులు :

క్రీస్తు సంఘ బోధకులు జి.దేవదానం గారు (చెన్నై / హైద్రాబాద్)

స్థలం : క్రీస్తు సంఘ ప్రార్థనా హాలు
కొత్త గాజువాక , బి.సి.రోడ్, దయాల్ నగర్ పెట్రోల్ బంక్ ప్రక్కన, విశాఖపట్నం -44

అప్లికేషన్ / ఫీజు తదితర వివరాలకు : బ్రదర్ ఎల్.వి.రావు
దయాల్ నగర్, గాజువాక, విశాఖపట్నం.
ఫోన్స్ : 9948093521 / 9885766126 / 9247761437

భోజన, వసతి సదుపాయం కలదు


లోగొస్ చర్చ్ సంఘకాపరి రెవ.జి.సాలోమోన్ రాజు కుమారుడు

# బ్రదర్ ప్రశాంత్ వివాహం

విశాఖపట్నం : పోర్ట్ కళ్యాణ మండపం నందు లోగోస్ సంఘ కాపరి రెవ.జి.సొలొమోన్ రాజు కుమారుడు బ్రదర్ ప్రశాంత్ వివాహం కుమారి సంధ్యతో జరిగింది. వివాహ రిజిస్ట్రార్‌గా రెవ.డి.జి. స్వరూప్ బాబు వచ్చారు. బిషప్ ఎం.ఎ.పాల్ నూతన వధూవరులను ఉద్దేశించి ప్రసంగాన్ని అందించారు. వివాహ కార్యక్రమంలో 'బెతెస్థ మినిస్ట్రీస్' పాస్టర్ పరమానందం, బిషప్ ఎం.మోహనరావు, డా.లూక్ తదితరులు పాల్గొని నూతన వధూవరులు ప్రశాంత్, సంధ్య లను ఆశీర్వదించారు.





నూతన వధూవరులు ప్రశాంత్, సంధ్య



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 410 / 1 / 2, Ambedkar Nagar, Arilova, Old dairy farm (Po), Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.